ఆధునిక విజ్ఞానశాస్త్ర సంగతులు బైబిలుతో సమైక్యతను కలిగియున్నవా? యను ప్రశ్నను సంచికలో ఎత్తి యుంటిమి నిజానికి బైబిలు విజ్ఞాన శాస్త్రపు అచ్చు పుస్తకము కాదు. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యము నకు పూర్ణముగ సిద్ధపడి యుండునట్లు అందున్న ప్రతి లేఖనము ఉపదేశించు నీకును, ఖండించుటకును, తప్పు దిద్దుట కును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమో 3:16, 17). గనుక మానవులకు సత్ప్రవర్తనను గరవుటయే బైబిలు యొక్క ముఖ్యోద్ధేశముగాని, విజ్ఞాన శాస్త్రమును తరుచుట కాదు.

అయితే బైబిలు గ్రంథము ప్రపంచ మందున్న సమస్త సంగతులను తరచుచున్నది. గంభీర విజ్ఞానిచే నిర్మించ బడిన విశ్వములో మనము ఉనికిని కలిగియున్నాము గనుక బైబిలులో కూడ వైజ్ఞానిక శాస్త్ర సంగతులు లేకపోలేదు. ఆధునిక విజ్ఞాన శాస్త్రముతో బైబిలు ఐక్యత జెందుటలేదు అని కొందరు బైబిలు వ్యతిరేకులు, విజ్ఞానశాస్త్ర పరి జ్ఞానము లేనివారు చెప్పుచుందురు.

### శాస్త్రము - సిద్ధాంతము

విజ్ఞానశాస్త్రముతో బైబిలు ఐక్యత

కలిగి యున్నదో లేదో తెలిసికొనక ముందు విజ్ఞానశాస్త్రము (Science) అనగా ఏమిటో ముందు మనము ఎరుగవలెను. నిరూపించ దగునట్టి పరిపూర్ణ విజ్ఞానమే 'విజ్ఞానశాస్త్రము' అని క్లుప్తముగ మనము చెప్పుకొనవచ్చును. అయితే విజ్ఞాన శాస్త్రపు పేరున అనేక సిద్ధాంతములను (Scientific Theories) శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టవచ్చును. అవి పరిపూర్ణ ములని నిరూపింపబడు వరకు అవి సిద్ధాంతములు (లేక శాస్త్రవేత్తల ఊహాలు) గానే పరి గణింపబడును గాని విజ్ఞాన శాస్త్రముగా పరిగణింపబడవు. అట్టి సిద్ధాంతములలో నిరూపింపబడ కుండా అనేక చిల్లులతో నేటి వరకును నిండి యున్నది పరిణామ సిద్ధాంత మొకటి. అందువలన మానవులు ప్రవేశపెట్టిన సిద్ధాంతము లతో గాక, పరిపూర్ణ విజ్ఞానమని నిరూపింప బడిన విజ్ఞాన శాస్త్రముతో బైబిలు ఐక్యత జెందియున్నది. బైబిలు లేఖకులు దేవుని ఆత్మ ప్రేరేపణచే వ్రాసిరి గనుక ఆనాటి మానవజ్ఞానమున కందని గంభీర వైజ్ఞానిక శాస్త్ర పలుకు లనేకము లను వారు బైబిలునందు లిఖించిరి. అట్టి వానిలో కొన్నింటిని యిప్పుడు మనము పరిశీలింతము.

## బైబిలు - మొదటి వచనము

18వ శతాబ్దపు అంతమందు హెర్బర్ట్‌స్పెన్సర్ అను నాస్తికుడు, "మానవ జ్ఞానమునకు అందనట్టి అయిదు స్పష్ట సంగతులున్నవి. అవేవనగా: కాలము (Time), శక్తి (Force), క్రియ (Action), రోదసి లేక మహాకాశము (Space), పదార్థము (Matter) అని లోకమునకు ప్రకటించెను. అది గొప్ప శాస్త్రీయ సిద్ధాంతము వలె పొగడబడెను. అయితే మనము బైబిలును తెరచిన యెడల, అందలి మొదటి వచనమే ఈ అయిదు శాస్త్రీయ సూత్రములతో నిండి యున్నది. ఆదికాండము 1:1 ఇట్లు చెప్పుచున్నది: "ఆది యందు దేవుడు భూమ్యాకాశము లను సృజించెను". ఆది యందు అనగా కాలము, దేవుడు అనగా శక్తి భూమిని అనగా పదార్థమును, ఆకాశమును అనగా రోదసీని, సృజించెను అనగా క్రియను ఆ మొదటి వచనమే తెలియ జేయుచున్నది. దేవుని వాక్య లేఖకుడగు మోషే ఈ అయిదు స్పష్టసంగతులను ఎరిగి యుండెనా? లేక అతడు దేవునిచే నడిపింపబడెనా? దీనిని ఏమని చెప్పుదుము?

## మోషే - విజ్ఞాన శాస్త్రము

మోషే కాలమందున్న ప్రజలకు భూగోళ శాస్త్రమును గూర్చిగాని, సాగర గర్భ శాస్త్రమును గూర్చి గాని (Geography & Oceanography) ఏమి యును తెలియదు. మోషే కాలమునాటి

యూదులకు తెలిసిన దంతయును బహుశ మధ్యధరా సముద్రము మాత్రమే అయియుండవచ్చును (యోహాను 1:4). అయితే ఆనాటి అజ్ఞానమును లక్ష్య పెట్టకనే సృష్టి జరిగిన మూడవ దినమును గూర్చి మోషే యిట్లు చెప్పెను:

"దేవుడు ఆకాశము క్రిందనున్న జలము లొకచోటనే కూర్చబడి ఆరిన నేల కనబడుగాక యని పలుకగా ఆ ప్రకార మాయెను. జలరాశికి ఆయన సముద్రములు అని పేరు పెట్టెను" (ఆది 1:9,10). జలము లన్నిటిని ఒక చోటనే దేవుడు కూర్చినట్లు మోషే చెప్పెను. మన మొక భూగోళ మును పరిశీలించిన యెడల మోషే చెప్పిన సంగతి యధార్థ మని యిట్టే గ్రహించగలము. మహా సముద్రము లన్నియును ఒకదాని కొకటి కలసి యుండుటచే వాటన్నిటికి ఒకే ఒక్క అడుగుభాగము (Sea bed) ఉన్నట్లగు పడును. మోషే నాటి ప్రజలకు తెలిసినది ఒకే ఒక్క సముద్రమే అయినను, ఆ జలరాసికి ఆయన సముద్రములు అని పేరు పెట్టెనని చెప్పినప్పుడు మోషే బహువచనమునే ప్రయోగించెను. అయితే ఈసంగతిని మోషే ఎట్లు యెరుగును? మానవ జ్ఞానముచే అతడు కనుగొనెనా? లేక దేవుడే అతనికి అది బయలుపరచెనా?

**లెక్కింపశక్యనమైన నక్షత్రములు**

ఖగోళ శాస్త్రమునందు నేడు మానవులు ఎక్కువ పురోగమించి యున్నారు. దూరదర్శిని సహాయము వలన అది సాధ్యమాయెను. గాని ఆకాశము నందలి నక్షత్రములు లెక్కింపనగునని ఒకప్పుడు మానవులు తలంచిరి. మన పూర్వీకులు ఆకాశము నందున్న నక్షత్రముల సంఖ్య బహు స్వల్పమని భావించిరి. క్రీ॥పూ॥ 150వ సం॥లో హిప్పార్కస్ (Hipparchus) అను నతడు ఆకాశము లో 1000 నక్షత్రము లున్నవని ప్రకటించెను. క్రీ॥శ॥ 150వ సం॥లో టోలెమి (Ptolemy) అను నతడు 1025 నక్షత్రములో మాత్రమే ఆకాశమందు న్నవని చెప్పెను. అయితే దూరదర్శిని కనుగొనబడిన తరువాత ఆ నక్షత్రముల సంఖ్య లెక్కింపనలవి కాదని మానవులు ఇప్పుడు గ్రహించి యున్నారు. అయితే క్రీస్తుకు పూర్వము 1500 సం॥లు క్రితమే ఆకాశ నక్షత్రములు లెక్కింప తరము గాదని మోషే బైబిలు నందు వ్రాసెను. దేవుడు అబ్రాహామునకు చేసిన వాగ్దానమును గూర్చి మోషే యిట్లు వ్రాసెను: "మరియు నీ సంతానమును భూమి మీద నుండు రేణువులవలె విస్తరింప జేసెదను, ఎట్లనగా ఒకడు భూమి మీద నుండు రేణువులను లెక్కింపగలిగిన యెడల నీ సంతాన మును కూడ లెక్కింపవచ్చును''.

"మరియు ఆయన వెలుపలికి అతని (అబ్రహామును) తీసికొనివచ్చి – నీవు ఆకాశమువైపు తేరి చూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి, నీ సంతానము ఆలాగవునని చెప్పెను'' (ఆది 13:16; 15:5). యిర్మియా 33:22లో మరల బైబిలు గ్రంథము యిట్లు చెప్పు చున్నది; "ఆకాశ నక్షత్రములు లెక్కింప శక్యము కానట్టుగాను నా సేవకుడైన దావీదు సంతానమును, నాకు పరిచర్య చేయు లేవీయులను లెక్కింపలేనంతగా నేను విస్తరింప జేయుదును''. ఆకాశ నక్షత్రములు లెక్కింప నశక్యమని ఈ పురాతన లేఖకులెట్లెరుగుదురు? దానికి ఒకే ఒక్క జవాబున్నది – దేవుడు ఆ సంగతిని వారికి బయలుపరచి తన గ్రంథమందు మనకొరకు లిఖింప జేసెను.

దేవుడు చంద్రుని ఆకాశములో ఒక నమ్మకమైన సాక్షిగా యేర్పరచెనని క్రీర్తన 19:36లో వ్రాయబడి యున్నది. సాక్షియొక్క పని యేమిటి? అతడు చూచిన దానిని గూర్చి చూడలేనివారికి సాక్ష్యమిచ్చుటయే గదా? నిజానికి ఆకాశములో చంద్రుడు అదేపనిని చేయుచున్నాడు. పశ్చిమ క్షితిజములో సూర్యుడస్తమించగానే అది మనకు కనపడకుండపోవును.

చంద్రుడయితే ఆకాశములో యుండి సూర్యుని చూచుచూ రాత్రివేళ సూర్యకిరణములను చంద్రకాంతి వలె మనకు ప్రతిబింబించుచున్నాడు. సూర్యుని గూర్చి చంద్రుడు సాక్ష్యమిచ్చు చున్నాడు. అయితే దావీదు మహారాజు కాలములో సూర్యుని వెలుగునే చంద్రుడు భూమి పైకి ప్రతిబింబించు చున్నాడని ప్రజలెవరును యెరుగరు. అయినను సరే దావీదు దాని విషయమై వ్రాసెను. దావీదు తన స్వజ్ఞానముచే దానిని కనుగొనెనా? లేక సూర్య చంద్ర నక్షత్రములను సృజించిన దేవుడు దావీదు కలమును విజ్ఞాన శాస్త్రయుక్తముగా నడిపించెనా? దీనిని యేమందుము?

## విజ్ఞాన శాస్త్రము - యోబు

అబ్రహాము కాలమునకు సమీపము గా గోత్రకర్తయగు యోబు నివసించెను. అట్టి గొప్ప గోత్రకర్త ఈ పుడమి యందున్న కాలములో మానవ దిగ్మండలముపై విజ్ఞానశాస్త్ర ప్రభావము ఇసుమంతయు ఉదయింపనేలేదు. అతని కాలములో భూమ్యోత్పత్తిని గూర్చి హాస్యజనక సిద్ధాంతము లెన్నియో ప్రబలి యుండెను. అయితే యోబు తన కలమును చేబూని ఆనాటి మానవ మూఢత్వమును లక్ష్యపెట్టక నేటి శాస్త్రజ్ఞులు ఒకదాని తరువాత మరొకటి

కనుగొనుచున్న అనేక వైజ్ఞానిక' సత్యములను ఆనాడే బైబిలునందు లిఖించెను. అతడు చెప్పిన వైజ్ఞానికి సంగతుల ననేకములను వచ్చే సంచికలో పరిశీలించుదము గాని ఇప్పుడు అయితే యోబు 26:7లో వ్రాయబడిన గొప్ప వైజ్ఞానిక సంగతిని గూర్చి చెప్పుకొను టకు మనకు సమయమున్నది.

యోబు 26:7లో ''శూన్య మండలముపైని ఉత్తర దిక్కునున్న ఆకాశ విశాలమును ఆయన పరచెను" అని భక్తుడైన యోబు వ్రాసెను. ఖగోళ శాస్త్రజ్ఞులు దూరదర్శిని సహాయము వలన ఎక్కువ పురోగమించియున్నారని ఇంతకు ముందే ఒకసారి చెప్పు కొన్నాము. వారు చేయుచున్న ఖగోళ పరిశోధనలో ఈ మధ్యనే ఒక గొప్ప ఆశ్చర్యకరమైన సంగతిని కనుగొనిరి. అదేమనగా అతి మిక్కిలి శక్తివంతమైన ఖగోళ దూరదర్శినిని వారు తూర్పు, పశ్చిమ, దక్షిణ దిశలకు మళ్ళించి చూచినప్పుడు ఖగోళశాస్త్రజ్ఞులు అనేక క్రొత్త గ్రహములను, నక్షత్రములను చూడగల్గిరి. కాని వారు ఆ దూరదర్శినిని ఉత్తర దిక్కునకు మళ్ళించినప్పుడు వట్టి శూన్యమును మాత్రము వారు కనుగొనిరి. 'దేవుడు ఉత్తర దిక్కుననున్న ఆకాశ విశాలమును పరచెను' అనుగొప్ప వైజ్ఞానిక సత్యమును క్రీ.పూ 2000 సం॥లకు ముందే భక్తుడైన యోబు బైబిలునందు వ్రాయగా దానిని మన శాస్త్రజ్ఞులు ఇటీవలనే కనుగొనిరి. అయితే మానవ జ్ఞానమున అందనట్టి ఈ గొప్ప సంగతిని యోబుకు బయలు పరచిన వాడెవడు? నిజముగా దేవుడే గదా?

బైబిలు కేవలము కట్టుకథల పుస్తకమే యని బైబిలు శత్రువులు, అజ్ఞానులు ఎంత ప్రచారము చేసినను అది నిత్య సత్య దేవుని యొక్క వాక్యమై యున్నది. వచ్చే పాఠములో బైబిలు నందిమిడి యున్న మరికొన్ని గొప్ప వైజ్ఞానిక సంగతులను గూర్చి తెలిసి కొందము. ఈలోగా బైబిలు గ్రంథమును మీరు చదివి ధ్యానించండి, మీ బంధు మిత్రులు ఆ గ్రంథమును చదివేలాగున వారిని ప్రోత్సహించండి. లేఖనముల యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించండి. అవే యేసుక్రీస్తుని గూర్చి సాక్ష్యమిచ్చు చున్నవని యోహా 5:39 చెప్పుచున్నది. నిత్యజీవమును పొందవలె నంటే క్రీస్తునందు విశ్వసించి, ఆయన మాట లకు లోబడుట అత్యవసరమని గ్రహించుడి.

**– జాషువా గూటం**

# యేసుక్రీస్తు యొక్క కథనము

## (The Story of Jesus Christ)

***- Hugh Fulford***



"యేసుక్రీస్తుని దివ్యవార్తన యేదియని మీరడుగరే" యనే పాటను క్రీస్తుసంఘాలలో మనం తరచు పాడుచుందుము. యేసుక్రీస్తుని దివ్య కథనము 12 అంశములలో క్లుప్తముగా మనం చెప్పుకోవచ్చును. వాటిని మనం ఇప్పుడు ధ్యానించుదాం.

**1. తండ్రియైన దేవునితో ఆయన నిత్యము వున్నవాడు. క్రీస్తుయేసు** ఈ లోకములో అవతరించకముందు వాక్యమైన దేవునిగా తండ్రియైన దేవునితో నిత్యము నుండి యుండెను. తండ్రి వలె క్రీస్తుకు ఆది లేదు, అంతము కూడ యుండదు. తండ్రి వలె ఆయన దైవత్వము కలిగి యుండెను. "ఆది యందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవుని యొద్ద యుండెను, సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు" (యోహాను 1: 1-3). " ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14). (1 యోహా 1:1-3; మరియు కొలస్స 1:13-18ని కూడ చదువుము).

**2. ఆయన కన్యకు జన్మించెను :** ఆరవ నెలలో గబ్రియేలను దేవదూత నజరేతు అను ఊరిలో దావీదు వంశస్థుడైన యోసేపు అను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవునిచేత పంపబడెను. ఆ కన్యక పేరు మరియ. ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి, దయాప్రాప్తురాలా, నీకు శుభము; ప్రభువు నీకు తోడైయు న్నాడని చెప్పెను. ఆమె ఈ మాటకు బహుగా తొందరపడి, ఈ శుభవచన మేమిటో యని ఆలోచించుకొనుచుండగా దూత మరియా భయపడకుము, దేవుని వలన నీవు కృప పొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును. ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగ యుగములు ఏలును, ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను. అందుకు మరియు నేను పురుషుని ఎరుగనిదాననే, యిదేలాగు జరుగునని దూతతో అనగా దూత పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; ఈ సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును



గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును'' అని చెప్పెను (లూకా 1:26 – 35).

**3. ఆయన పాప రహిత జీవితము:** ఆయన "సమస్త విషయము లలో మనవలే శోధింపబడెను, ఆయన పాపములేని వాడుగా ఉండెను" (హెబ్రీ 4:15). "ఆయన పాపము చేయ లేదు, ఆయన నోటను ఏ కపటము కనబడలేదు'' (1 పేతురు 2:22, యెషయా 53:9).

**4. సాటి లేని ఆయన బోధలు :** ''ఆ మనుష్యుడు మాటలాడినట్లు ఎవడును ఎన్నడును మాటలాడ లేదనిరి" (యోహాను 7:46). యేసు చేసిన బోధలు బహు ఉత్కృష్టమైనవి, మహోన్నత మైనవి, అన్ని బోధలకు మించిన శ్రేష్టమైనవి. ప్రజలు పాపముల నుండి ఎట్లు రక్షింపబడాలో, నిత్య పరలోకములో ప్రవేశించుటకు ఎట్లు

జీవించాలో ఆయన ప్రజలకు తెలియజేసారు. "ప్రభువా మేమెవరి యొద్దకు వెళ్లుదుము? నీవే నిత్య జీవపు మాటలు గలవాడవు, నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యెరిగి యున్నామని'' పేతురు పలికెను (యోహాను 6:68).

**5. పాప నివారణ చేయు ఆయన మరణము :** "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మనమిం కను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:8). "అంతేకాదు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము దేవుని యందు అతిశయపడుచున్నాము; ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము" (రోమా 5:11). "ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపము లకు మాత్రమేకాదు సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు" (1 యోహాను 2:2).

**6. ఘనమైన ఆయన సమాధి:** "యేసు శిష్యుడైయున్న అరిమతయి యోసేపు అను ఒక ధనవంతుడు సాయంకాలమైనప్పుడు వచ్చి పిలాతు నొద్దకు వెళ్లి, యేసు దేహమును తన కిమ్మని అడుగగా, పిలాతు దానిని అతని కప్పగింపనాజ్ఞాపించెను. యోసేపు ఆ దేహమును తీసికొని శుభ్రమైన నారబట్టలతో చుట్టి తాను రాతిలో తొలిపించుకొనిన కొత్త సమాధిలో దానిని ఉంచి సమాధి ద్వారమునకు పెద్దరాయి పొర్లించి వెళ్ళిపోయెను'' (మత్తయి 27:57 - 60) "మొదట రాత్రివేళ ఆయన యొద్దకు వచ్చిన నీకోదేము కూడ బోళముతో కలిపిన అగరు రమారమి నూట యాబది సేర్ల ఎత్తుతెచ్చెను. అంతట వారు యేసు దేహమును ఎత్తుకొని వచ్చి యూదులు పాతిపెట్టు మర్యాద చొప్పున ఆ సుగంధద్రవ్యములు దానికి పూసి బట్టలు చుట్టిరి" (యోహాను 19: 39, 40). ఇదంతయు దైవిక ప్రవచన నెరవేర్పుగా జరిగెను (యెషయా 53:9).

**7. విజయోత్సాహమైన ఆయన పునరుత్థానము :** ఆదివారమున తెల్లవారగానే యేసు సమాధి దగ్గరకు వచ్చిన స్త్రీలతో దేవుని దూత, "ఆయన క్కడలేడు, తాను చెప్పినట్లే ఆయన యున్నాడు; రండి ప్రభువు వేడుకొనిన స్థలమును చూచి త్వరగా వెళ్ళి, ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియచే యుడి" అని చెప్పెను (మత్తయి3:6,7). క్రీస్తు యొుక్క మరణము. సమాధి,

పునరుత్థానములే సువార్త -యొక్క వాస్తవములు. అవన్నియు (పాత నిబంధన) లేఖనముల ప్రకారమున్నట్టివి (1 కొరింథీ 15:1-4).

**8. మహిమ గల ఆయన ఆరోహణము:** "ఈలాగున ప్రభువైన యేసు వారితో (అపొస్తలులతో) మాటలాడిన తరువాత పరలోకమునకు చేర్చుకొనబడి దేవుని కుడిపార్శ్వమున ఆశీనుడాయెను" (మార్కు 16:19). "వారిని ఆశీర్వదించుచుండగా ఆయన వారిలో నుండి ప్రత్యేకింపబడి పరలోక మునకు ఆరోహణుడాయెను" (లూకా 24:51). " ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణ మాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను" (అపొ.కా. 1:9).

**9. మహిమాన్వితమైన ఆయన కిరీటధారణ :** "రాత్రి కలిగిన దర్శనము లను నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధ డగు వాని సన్నిధి ప్రవేశించి ఆయన సముఖమునకు తేబడెను. సకల జను లును, రాష్ట్రములును, ఆయా భాషల మాటలాడు వారును ఆయనను సేవించు నట్లు ప్రభుత్వమును మహిమయు, ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది, అదెన్నటికిని తొలగి పోదు, ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు'' (దానియేలు 7:13,14). యేసుప్రభువు యొక్క ఆరోహణము, రాజ్యాధిష్ఠానము మనోహరముగా ముందుగానే చిత్రీ కరించబడిన ప్రవచనము యిది! ఆయన రాజ్యమైన సంఘము ప్రతిష్ఠిం పబడిన దినమందు అపొ. పేతురు ఇట్లు ప్రకటించాడు: "మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువు గాను, క్రీస్తుగాను నియ మించెను. ఇది ఇశ్రాయేలు వంశ మంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను" (అపొ.కా. 2:36).

**10. నిలుచుచుయున్న ఆయన విజ్ఞాపన :** "నీతిమంతులుగా తీర్చు వాడు దేవుడే. శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే. అంతేకాదు మృతులలో నుండి లేచిన వాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము చేయువాడును ఆయనే" (రోమా 8:34). "ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు

శక్తిమంతుడై యున్నాడు'' (హెబ్రీ 7:25).

**11. వాగ్దానము చేయబడిన ఆయన రెండవ రాకడ:** ఆయన పరమున కారోహణ మగుచుండగా దూతలు, "గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశము వైపు చూచుచున్నారు? మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే ఏ రీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో (అపొస్తలులతో) చెప్పెను" (అపొ.కా. 1:11). "ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను దేవుని బూరతో పరలోకము నుండి ప్రభువు దిగి వచ్చును. క్రీస్తు నందుండి మృతులైె వారు మొదట లేతురు. ఆ మీద సజీవులమై నిలిచి యుండు మనము వారితో కూడ ప్రభువును ఎదుర్కొన టకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము" (1 థెస్స4:16,17).

**12. నీతిగల ఆయన తీర్పు**: "తన మహిమతో మనుష్య కుమారుడును, ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండును. అప్పుడు సమస్త జనులు ఆయన యెదుట పోగుచేయ బడుదురు: గొల్లవాడు మేకల నుండి గొర్రెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొర్రెలను, ఎడమవైపున మేకలను నిలువ బెట్టును.... వీరు నిత్య శిక్షకు, నీతి మంతులు నిత్య జీవమునకు పోవుదురు" (మత్తయి 25:31-46). దేవుడు "తాను నియమించిన మనుష్యుని చేత భూలోక మునకు తీర్పు. తీర్చబోయెడి యొక దినమును నిర్ణం యించి యున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీనినమ్ముటకు అందరికి ఆధారము కలుగజేసి యున్నాడు'' (అపొ.కా. 17:31).


ప్రతి క్రైస్తవుడు క్రీస్తు యొక్క కథనమును ఎరిగి యితరులకు చెప్పగలడు, వాటిని చక్కటి ప్రసంగముగా తయారు చేసికొని తన స్థానిక సంఘములో బోధించాలి. కొంత శ్రద్ధ, కొంత పఠనము, ప్రయత్నము కావాలి. యేసుక్రీస్తు యొక్క వాడబారని ప్రేమను, ఆయన తన ప్రజలకు కలుగజేసిన గొప్ప దీవెనలు తెలిసి కోవాలి, తెలియ జేయాలి!!.

**-హ్యూ ఫుల్ఫర్డ్**

# ఆయన తండ్రి నీకు తెలుసా?

## (Do You Know His Father?)

***- John Gipson***



ప్రతి బైబిలు విద్యార్థి సమూయేలును ఎరుగును. తన తల్లి యొక్క ప్రార్థన, మ్రొక్కుబడులకు జవాబుగా అతడు జన్మించాడు. దేవుడా కుమారుని అనుగ్రహిస్తే అతని దేవునికి సమర్పించుకొందునని హన్నా వాగ్దానము చేసినది. అతడెంత దైవజనునిగా తయారయ్యాడో! ప్రవక్తలలో అతడు మొదటివాడు మరియు మోషే తరువాత పాత నిబంధనలో అతడు ఘనుడుగా ఎంచబడ్డాడు (యిర్మీయా 15:1)

సమూయేలు యొక్క తల్లియగు హన్నా మనందరికీ బాగా తెలుసు, గాని

అతని తండ్రి సంగతి ఏమిటి? అతని పేరేమిటి? ప్రతిస్త్రీకి అటువంటి భర్త యుండాలని క్రొత్త నిబంధన చెప్పుచున్నది. క్రీస్తు సంఘమును ప్రేమిచినట్లు, పురుషులారా మీరును మీ భార్యలను ప్రేమించుడియని క్రొత్త నిబందనల చెప్పుచున్నది (ఎఫెసీ 5:25)

**అతడు తన భార్యను ప్రేమించాడు:** సంతానహీనురాలై నందున హన్నా మనోవిచారము కలిగినదై యుండగా అతడు “హన్నా నీవెందుకు ఏడ్చుచున్నావు? నీవు బోజనము మానుటయేల? పదిమంది కుమారుల కంటే నేను నీకు విశేషమైనవాడును కానా? అని ఆమెతో చెప్పెను. (1 సమూ 1:8) అతడావెను అంతగా ప్రేమించెను.

**దేవుని ఆరాధించుటకతడు తన కుటుంబమును నడిపించెను.** ఇతడు షిలోహనందున్న సైన్యములకధిపతి యగు యెహోవాకు మ్రొక్కుటకును, బలి అర్పించుటకును, ఏటేట తన పట్టణము విడిచి అచ్చటికి పోవుచుండెను. (1సమూ 1:3) దేవుని ఎక్కడ ఆరాధించాలో అక్కడ ఎట్లు ఆరాధించాలో అట్లు అతడు ఆయనను ఆరాధించాడు. మరియు అతడు తన కుటుంబమును తనతో కూడ తీసికొని వెళ్లేవాడు. యేసే ఇట్లు ఉద్ఘాటించారు, “ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆనను మాత్రము సేవింపవలెను'' (మత్తయి 4:10) సమూయేలు యొక్క తండ్రి ఈ గొప్ప ఆజ్ఞను చక్కగా పాటించి తన కుటుంబానికి గొప్ప మాదిరి చూపించాడు.

ఆరాధనలో అతడు దేవునికి అర్పణలు అర్పించాడు: అతడారాధించు కాలములో ఏలీ యొుక్క ఇద్దరు కుమారులకు హొఫ్నీ, ఫీనెహసులు యెహోవాకు మ్రొక్కుటకును, బలి యర్పించుటకును దేవుని మందిర ముకు వెళ్లేవాడు. దేవుని సేవించుటలో ఆరాధన బలి అర్పణ రెండు జంటగా యుండేవి. హొఫ్నీ, ఫీనెహాసులు యాజకులైనను వారు దుష్ప్రవర్తన గల వారు. అట్టివారు యాజకులుగా యున్నంతకాలము నేనక్కడికి పోను అని సమూయేలు యొక్క తండ్రి అనుకొన లేదు. అతని అర్పణలు ఈ యాజకు లకు కాదుగాని దేవునికే యని అతడె రుగును.

సమూయేలు యొక్క తండ్రి పేరు ఎల్కానా, తండ్రి అంటే ఏలాగుండాలో అతడెరిగి యుండెను. అతని అడుగు జాడలలో ప్రతి తండ్రి నడువవలెను. తద్వారా అతని కుటుంబము ఆశీర్వదించబడును.

**జాన్ గిప్సన్**

# యేసునందు విశ్వాసము అవసరమా?

## (Does belief in Jesus Matter?)

***- Allis Richardson***



ఎవడైనను పరలోకము వెళ్ళగోరుచున్న యెడల అతనికి యేసునందు విశ్వాసము అత్యవసరము. ఎలయనగా "దేవుడు లోకము నెంత ప్రేమించెను, కాగా తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను గ్రహించెను" (యోహాను 3:16)

యేసు ఈ లోకములో జన్మించి సంచరించెనని నమ్మువారున్నారు. అయితే ఆయన ఒక మత గురువు మాత్రమేయని కొందరు నమ్ముదురు. మరికొందరు ఆయన యిర్మియా, దానియేలు, మోషేలవంటి ప్రవక్తయని నమ్ముదురు. ఆయన వీరందరి కంటే ఘనుడనని యేసు నిస్సందేహముగా నిరూపించెను. కైసర ప్రాంతమున నున్న ఫిలిప్పుకి వచ్చినప్పుడు ఆయన తన శిష్యులు, "మనుష్య కుమారడెవడని జనులు చెప్పుకొనుచున్నారని అడుగగా వారు కొందరు బాప్తిస్మమిచ్చు యోహానని యు, కొందరు ఏలియా యనియు, కొందరు యిర్మియా యనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నరనిరి" (మత్తయి 16:14).

వీటిలో ఏదియు నిజము కాదు గాని ప్రజలు యేసునందు ఏదో విధముగా సద్భావము కలిగి యుండిరి. అయితే ఆయన శిష్యుల మనస్సులో ఆయన ఎవరో ఖచ్ఛితమైన ముద్ర వేయగోరారు. "అందుకాయన మీరైతే నేనెవడినని యనుకొనుచున్నారని" వారి నడిగెను (మత్తయి 16:15). అందుకు సీయోను పేతురు "నీవు సజీవడవ

దేవుని కుమారుడవైన క్రీస్తువ" అని చెప్పెను (మత్తయి 16:16). యేసును గూర్చి మనం నమ్మవలసినది యిదే. అందుకు యేసు 'సీమోను బర్‌యోనా నీవు ధన్యుడవు. పరలోక ముందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలు పరచెనేగాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురవు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాను" అని చెప్పెను. (మత్తయి 16:17-18)

పేతురు ఒప్పుకొనిన సత్యము ప్రకారము ఆయన నిజముగా దేవుని కుమారుడే. ఆయన నిజముగా సజీవుడై దేవుని కుమారుడే. ఆయన తన సంఘమును కట్టును. పేతురు చెప్పిన సత్యమునే అంగీకరించి ఒప్పుకొనిన ప్రజలచే ఆయనసంఘము సమకూరి యుండును. రోమా 10:10లో ఇట్లు వ్రాయబడి యున్నది: ఏలయనగా మనుష్యుడు నీతి కలుగునట్లు హృదయములలో విశ్వాసముంచును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" ఏమి ఒప్పుకొనాలి? మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదట నేనును ఒప్పుకొందును. మనుష్యులయెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకముందున్న నా తండ్రి యెదట నేనును ఎరుగ నందును అని యేసు చెప్పెను. (మత్తయి 10:32-33). ఇదే విశ్వాసాన్ని నంపుసకుడు కూడా ఒప్పుకొని బాప్తిస్మము పొందినట్లు మనము చూడగలము. "యేసు ప్రభువు దేవుని కుమారుడని ఒప్పుకొనుచున్నాను (అపొ.కా. 8:37)

సంగ్రహముగా ఒకడు యేసు నందు నమ్మిక కలిగి యుండవచ్చును గాని ఆయన దేవుని కుమారుడని నమ్మకపోవచ్చును. అయితే ఒకడు పరలోకము చేరుకొనాలంటే అతడు యేసు ప్రభువు దేవుని కుమారుడని విశ్వసించవలెను. దానిలో యేసు చెప్పినది చేసినది విశ్వసించవలెను. దానిలో యేసు చెప్పినది చేసినది అంతా ఇమిడియున్నది. అపుడు యేసును గూర్చి మన విశ్వాస మెట్టిదో అది తప్పక పనిచేయును. ఆయన దేవుడని దేవుని కుమారుడని మనము తప్పక విశ్వసించాలి.

**- ఆలిస్ రిచర్డ్‌సన్**

# ఆయనకు ఇమ్మానుయేలని పేరు పెట్టుదురు

## (Call His Name Emmanuel)

***- Lewis G Hale***



దేవుని దూత యోసేపుతో "ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. తన ప్రజలతో వారి పాపము నుండి ఆయనే రక్షించును. గనుక ఆయనకు

యేసు అను పేరు పెట్టవలెను. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును తన ప్రజలకు వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టవలెను (మత్తయి 1:21-22)

బ్రహ్మాండమైన విస్పోటమా? విజ్ఞాన శాస్త్ర ప్రకారము శూన్యము నుండి శూన్యము వచ్చును (నథింగ్ కమ్స్ ఫ్రమ్ నథింగ్) ఆయునను శాస్త్రజ్ఞులనేకులు ఈ బ్రహ్మాండమైన విస్పోట సిద్ధాంతమును అంగీకరించి యున్నారు. ఒకప్పుడు ఏదీ లేదని అది అంగీకరిస్తాం పెద్ద శూన్యము! అయితే ఒకబ్రహ్మాండమైన ఆదిలో విస్ఫోటము కలుగగా ప్రస్తుతమున్న లోకమంతయు కలిగెను. శూన్యము నుండి అంతయు సంభవించెను. కాలము గడుచుకొలది అది ఒక ఆకాశాన్ని విజ్ఞానాన్ని సంపాదించుకొనెను. ఇదంతా యేమీ లేకుండా అనంతట తానే కలిగెను! గాని యిదంతయు సర్వజ్ఞానియైన దేవుని సృష్టియే యని నమ్మితే మనల్ని బుద్ధి హీనులుగా చూతురు.

దేవుడు బయలు పరచుకొన్నారు: దేవుడు సృష్టిలో తన్ను తాను బయలు పరచుకొన్నారు. తాను సృజించిన వారి నుండి ఆయన యేమి కోరుచున్నారో ఆయన తెలియజేసి యున్నారు. అయనే స్వయంగా మాటలాడేవారు. మోషే కాలములో ఆయన లిఖితపూర్వకముగా తన చిత్తాన్ని బయలు పర్చారు. యిది ప్రవక్తల కాలములో కూడ క్రొత్త నిబంధన వ్రాయబడేవరకు కొన సాగింది. ఈ లిఖితపూర్వక బయల్పాటే బైబిలు గ్రంథము.

కుమారుని ద్వారా బయలు పరచారు : కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని మానవ రూపములో ఈ లోకానికి పంపారు. కుమారుడే దేవుని యొక్క బయల్పాటు. నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడని యేసుచెప్పారు. యేసు దేవుడు మనతో యున్నారు గనుక ఆయన ఇమ్మానుయేలని పిలువబడ్డారు (మత్తయి 1:23). ఆయన దేవుని కుడి పార్శ్వమున ఆశీనుడై ఇప్పుడు పాలించుచున్నారు. అయినను ఆశ్చర్యంగా ఆయన క్రైస్తవుని హృదయములో జీవించుచున్నారు.

**- లూయిస్ హేక్**



# యేసు నామము

## (The Name of Jesus)

*- KIM Rowell*

యేసు నామమును మనము వినినప్పుడు అపో. పేతురు అపో. కా. 3:6 లో చెప్పిన మాటలు మనకు జ్ఞాపకము వస్తాయి. దేవాలయపు ద్వారమునొద్ద కూర్చొని భిక్ష మడుగుకొనుచున్న ఒక కుంటి వానిని పేతురు బాగుచేసాడు. ఆ మరునాడు పేతురు యోహానులు చెరసాలలో వేయబడ్డారు. వారు ప్రధాన యాజకుని యొద్దకును, పెద్దల యొద్దకును తేబడినప్పుడు, “మీరు ఏ బలము చేత, ఏ నామమునుబట్టి దీనిని చేసితిరని అడుగగా, పేతురు పరిశుద్ధాత్మతో నిండినవాడై మీరు సిలువ వేసినట్టియు, మృతులలోనుండి దేవుడు లేపినట్టియు నజరేయుడైన యేసు నామముననే వాడు స్వస్థత పొంది మీ యెదుట నిలుచు చున్నాడని చెప్పెను” (అపో.కా. 4:5-10).

ఈ లేఖన భాగాన్ని చదువు నప్పుడు యేసు నామము ఎంత ఆశ్చర్యకరమైనదో, ఎంత అందమైనదో, ఎంత శక్తివంతమైనదో యని ఊహించకుండ ఉండలేక పోవుచున్నాను కొందరు యేసు నామమును, లేక ఆయన అధికారమును ఎందుకు కించపరచుదురో నేను ఊహించ లేకున్నాను. పేరులో ప్రాముఖ్యత యేమీ లేదని కొందరు వాదిస్తారు.

మనము యేసు దేవుని కుమారు డైన క్రీస్తు అని నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందు నట్లును యోహాను తన సువార్తను వ్రాసెను (యోహాను 20:30-31). గనుక యేసు నామము ద్వారానే మనకు జీవము కలుగును. దీనిలో ప్రాముఖ్యత యేమీ లేదని చెప్పే నామము కాదది. ఆ నామము లోనే మారుమనస్సును, పాపక్షమా పణయు ప్రకటింపబడాలని లూకా చెప్పుచు న్నాడు (లూకా 2 : 47). యేసు నామమే మనలను నీతి మంతులనుగా తీర్చు నామ మని అపో. పౌలు చెప్పుచున్నాడు (1 కొరింథీ 6:11). మానవజాతికి అంతకంటే ప్రాముఖ్యమైనది యేమున్నది?

యేసు నామము హింసలు


పొలయ్యే నామమని కూడ మనము తెలిసికోవాలి. యూదుల పెద్దలు అపొస్తలులను కొట్టి విడుదలచేస్తే, "ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహాసభ యెదుటనుండి వెళ్ళిపోయిరి" (అపొ. కా. 5 : 41). "మీరు నా నామము నిమిత్తము అందరి చేత ద్వేషింపబడుదురు" అని ఆయన ముందుగనే వారిని హెచ్చరించెను (మత్తయి 10:22). అంతియ అను సహోదరుడు క్రీస్తు నామమును హత్తుకొని ఆయనను నిరాకరించనందున హతసాక్షి అయినట్లు కూడ మనము చదువగలము. మన విశ్వాసమును బట్టి మన కేమి సంభవించినను, మనము పొందబోయే బహుమానము యెదుట ప్రస్తుత కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని అపొ. పౌలు చెప్పుచున్నాడు (రోమా 8 : 18).

మనము కూడుకొంటే యేసు నామముననే కూడు కొనాలి. (మత్త 18:20). ఆయన నామమును మనము దూషించరాదు (యాకోబు 2:7). సరిగదా ఆయన నామమును మహిమ పర్చాలి. (కొలస్సలి:17). యేసు నామము అన్ని నామముల కంటే పై నామము. ఆయన నామమున ప్రతి నాలుక ఒప్పుకొనును, ప్రతి మోకాలును వంగును (ఫిలిప్పీ 2 : 9-11).

ఆ నామముననే మనకు రక్షణ కలదని అపొ.కా. 4:12 చెప్పుచున్నది. యేసు నామము ప్రాముఖ్యమైనదే కాకుండా మరి యే నామమున మనము రక్షణ పొందలేము.

ఆయన నామమును స్తుతించుట ఎంత మంచిదో! ఆయన నామమును ధరించుట ఎంత ఘనతయో ఆయన నామమందు భద్రము చేయబడుట ఎంత దీవెనకరవెూ! ఆయన నామమునకు లోబడకుండా యున్న వారికి కలుగు అవమానము ఎంత ఘోరమో! మనము ఆయన నామమును ప్రచురించి, ఘనపరచడానికి దేవుడు సహాయము చేయును గాక.

**– కిమ్ రోవెల్**



# క్రీస్తు సంఘము - నిత్యరాజ్యము

## (The Lord's Church : The Eternal Kingdom)

***- Leonard Dunn***



పరలోక రాజ్యము, దేవుని రాజ్యమై యున్న క్రీస్తు సంఘమును గూర్చి నేడు అనేక అపోహలున్నాయి. క్రీస్తు యొక్క రెండవ రాకడకు ముందు భూమి మీద నున్న సంఘము పరలోక రాజ్యమై యున్నదని కొందరు బోధిస్తారు.

క్రీస్తు మరల వచ్చినప్పుడు ఆయన పిలుచుకొను పరిశుద్ధులు పరలోక రాజ్యమని కొందరు బోధిస్తారు. 'సంఘము' అను పదాన్ని కొందరు తాము కూడుకొను భవనాన్ని గూర్చి చెబుతారు. మరికొందరు తమ

డినామినేషన్ నే సంఘమని పిలుస్తారు. ఉదా : పెంతెకొస్తు సంఘము, బాప్టిస్టు సంఘము మొదలైనవి. ఈ అంశముపై పరిశుద్ధ గ్రంథము ఏమి చెప్పుచున్నదో జాగ్రత్తగా పరిశీలించుదము (1థెస్స 5:2). క్రైస్తవులమైన మనము, క్రొత్త నిబంధన సంఘము, రాజ్యము ఒక్కటేయని నమ్ముదుము. అది క్రీస్తు యొక్కయు అపొస్తలుల యొక్కయు పరిచర్య వలన ఆరంభించబడి నిత్యము కొనసాగింపబడునని నమ్ముదుము.

యెషయా 55:9 ఇట్లు చెప్పుచున్నది: "ఆకాశములు భూమికి పైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గముల కంటే నామార్గములు మీ తలంపులు కంటే నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి". దేవుడు మానవుని సృజించారు. మానవ మేధస్సు యొక్క సామర్థ్యాన్ని ఆయన యెరిగి యున్నారు. అందువలన ఆయన పరిశుద్ధాత్మా వేశము గల మనుష్యులచే మనుష్యుల భాషలో గ్రంథమును లిఖించి యిచ్చారు. దాని వలన మానవులందరు దేవుని వాక్యాన్ని దేవుని చిత్తాన్ని తెలిసికోగలరు. మానవుడు అర్థము చేసికోలేని రక్షణ సంకల్పము కొరకు దేవుడు తన ఏకైక కుమారుని బలి ఇచ్చేయడు. దేవుడు గందరగోళమునకు కర్త కాడని బైబిలు బోధించుచున్నది (1 కొరింథీ 14:33). అయితే నేడింత గందరగోళం ఎందుకు వున్నది? ఒక మనుష్యుడు తన స్వకీయ ఆలోచనలను, సిద్ధాంతాలను బోధించుట కారంభించితే ఒక అబద్ధ బోధ ఆరంభమౌతాది. క్రీస్తు సంఘ ఆరంభ దినాలనుండీ అబద్ధ బోధకులున్నారు. వెయ్యేండ్ల పాలన యనునది ఈ లోక వ్యాప్తమైన అబద్ధ బోధలలో ఒకటి. అది రెండవ శతాబ్ధపు ఆరంభములోనే తలెత్తెను. మృతుల పురరుత్థానము తరువాత భూమిపై రాజ్యము స్థాపించ బడునని ఆబోధ యొక్క సారాంశము. ఆదిమ సంఘ చరిత్రకారులగు యూసిబియస్, డయెూనిసియస్ అనువారును, తదితరులును సెరింతస్ అను వాడు ఈ అబద్ధ బోధకు కర్తయని వ్రాసారు. అతడు దుష్టుడు, దుర్మార్గుడు. భక్తుడైన యోహానుతో తిరిగిన యువ చరిత్ర కారుడగు పోలికార్పు కూడ సెరింతస్ అనువాడు సత్యవిరోధియని చెప్పాడు. నిజానికి నేడు ఈ వేయ్యేండ్ల పాలన యను అబద్ధ సిద్ధాంతాన్ని నమ్మేవారు చెడ్డవారు కాదు. వారు మనమిత్రులు, బంధువులు కూడ, అయితే వారు నమ్మిన ప్రజలువారికి చాలకాలము నుండి దానిని బోధించారు, దానినే సత్య మని వారు అంగీకరించారు. అయితే బెరెయ లోని వారివలె మనము వినుచున్న

సంగతులు " అలాగున్నవో లేదో యని ప్రతి దినము లేఖనములను పరి శోధించాలి" (అపో.కా. 17:10, 11).

రాబోవు రాజ్యమును గూర్చి క్రొత్త నిబంధన బోధకులు పలుమార్లు బోధించిరి, బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి "పరలోక రాజ్యము సమీపించి యున్నది" యని బోధించాడు (మత్తయి 3:1). "పరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించుడి" యని యేసు తన శిష్యుల కాజ్ఞాపించారు (మత్త 10:7). మత్తయి 16:18,19లో సంఘము, రాజ్యము అను పదములు ఒకే దానిని సూచించుట కుపయోగింప బడెను.

రాబోవు రాజ్యము లేక సంఘమును గూర్చి ప్రవక్తలు యేమి వ్రాసారో ఇప్పుడు గమనించుదాం. సంఘమును వర్ణించుటకు గాను పర్వతము అను పదము తరుచు పాతనిబంధనలో వినియోగింపబడెనని గుర్తించుకొనుము. "అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిర పరచబడి కొండలకంటే ఎత్తుగా యెత్తబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము యెరూషలేము నుండి యెహోవావాక్కు బయలువెళ్లును. జనులు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి, ఆయన తన మార్గ ముల విషయమై మనకుబోధించును, మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు' (యెషయా 2:2–3). "దేవుని మందిరమే జీవము గల దేవుని సంఘమని" 1తిమోతి 3,15 లో పౌలు తెలియజేసాడు, మరల ప్రవక్తయైన దానియేలు ఇట్లు చెప్పాడు: ''ఆ రాజుల కాలములో పరలోక మందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దాని కెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దాని పొందిన వారికి గాక మరెవరికిని చెందదు, అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగయుగముల వరకు నిలుచును" (దానియేలు 2:44). ఇక్కడ చెప్పబడిన రాజులకాలము రోమా సామ్రాజ్యము. క్రీస్తు సంఘము లేక రాజ్యము స్థాపించబడిన కాలములో వారు ఏలు బడి చేసిరి.

హెబ్రీ పత్రిక లేఖకుడు దానియేలు ప్రవచన నెరవేర్పును గూర్చి చెబుతు, తానును, తన సహోదరులును ఆ రాజ్యములో యున్నారని తెలియ

జేసాడు. " అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవ కృప కలిగి యుందము, ఆ కృప కలిగి వినయభయ భక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదము. ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" (హెబ్రీ 12:29). అపో. పౌలు కొలస్స 1:13,14 లో ఇట్లు వ్రాసాడు : "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారము లోనుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసుల నుగా చేసెను. ఆ కుమారుని యందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది". "ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగ పలికిరి" యని పేతురు చెప్పాడు (2 పేతురు 1:21).

మత్తయి 16:19లో యేసు పేతురుతో, "పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నీ కిచ్చెదను. నీవు భూలోకమందు దేనిబంధించుదువో అది పరలోక మందును బంధింప బడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడును అని చెప్పెను. సంఘములో యున్నవారే రాజ్యములో యున్నవారని ఈ మాటల వలన యేసు తెలియజేసారు. పేతురుకు యేసు రాజ్యపు తాళపు చెవులు ఇస్తానని బహువచనాన్ని వినియోగించుట గమనించుము. ఏదైనా బంధింపబడిన దానిని విప్పుటకు సూచనగా 'తాళపు చెవులు' బైబిలులో వినియోగింపబడెను.

ఇప్పుడు అపో. కార్యములు రెండవ అధ్యాయమునకు వెళ్లుదము, అక్కడ సంఘములేక రాజ్యము యొక్క ఆరంభాన్ని కనుగొంటాము. క్రైస్తవులందరికీ యిది ప్రాముఖ్యమైన అధ్యాయము. అందులో యెషయా, దానియేలుల ప్రవచనముల నెరవేర్పు మనకు కనబడ్తాది. వారిద్దరు ప్రవచించిన కాలములోనే, స్థలములోనే ఆనెరవేర్పు సంభవించెను. 36-38 వచనాలలో, " మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని (పేతురు) చెప్పెను. వారు యీ మాట విని హృదయములో నొచ్చుకొని, సహోదరులారా మేమేమీ చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడిగిరి. అందుకు పేతురు మీరు

మారుమనస్సుపొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మయను వరమును పొందుదురు" అని చెప్పెను (అపో .కా. 2:36,38). "కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆదినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి" (41వ).

ఇక్కడ పేతురు తన మొదటి తాళపు చెవిని విని యోగించాడు. మరల 2 పేతురు 1:5-11లో అతడిట్లు చెప్పాడు: "ఆహేతువు చేతనే మీ మట్టుకు మీరు పూర్ణ జాగ్రత్త గలవారై మీ విశ్వాసమునందు సద్గుణమును సద్గుణము నందు జ్ఞానమును, జ్ఞాన మునందు, సహనమును, సహన మందు, భక్తిని, భక్తియందు సహోదర ప్రేమను సహోదర ప్రేమయందు దయను అమర్చు కొనుడి, అవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి మన ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన అనుభవ జ్ఞాన విషయములో మిమ్మును సోమరు లైనను నిష్ఫలులైనను కాకుండ చేయును. ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వ పాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచిపోయి గ్రుడ్డి వాడును, దూరదృష్టి లేనివాడునగును. అందు వలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్త పడుడి. మీరిట్టి క్రియలు చేయు వారైతే ఎప్పుడును తొట్రిల్లరు. ఆలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు యొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును". పేతురు మొదటి తాళపుచెవిని వినియోగించి రక్షింపబడుట కేమి చేయాలో తెలియ జేసాడు. రెండవ తాళపు చెవిని వినియో గించి రక్షింపబడి యెట్లు కొనసాగాలో తెలియజేసాడు.


చివరిగా పేతురు ఇట్లు ముగించు చున్నాడు. "ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొని యున్నారు గనుక మీరు నీతివిరోధుల తప్పు బోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిర మనస్సును విడిచి పడిపోకుండ కాచుకొని యుండుడి. మన ప్రభువును రక్షకుడైనైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును, జ్ఞానమందును అభివృద్ధి పొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంత దినము వరకును మహిమ కలుగును గాక, ఆమేన్" (2 పేతురు 3:17,18).

**- లెనోర్డ్ డన్**

# సిద్ధాంతము ముఖ్యమా ?

# (Is the Dotrine Important?)

*- Sunny David*



ఒకాయనతో నేను చర్చించినప్పుడు, క్రీస్తు ముఖ్యముగాని, సిద్ధాంతము ముఖ్యముకాదు అని చెప్పాడు. నేడు అనేక మంది దీనిని విశ్వసించుచున్నారు. ఉదాహరణకు : సంఘము, ఐక్యత, రక్షణ మార్గము, బాప్తిస్మము, ఆరాధన మొదలగు అంశములపై వాక్య ప్రకారము మనము చేయు బోధనలను మానవ మతశాఖల వారు వ్యతిరే కించుదురు. ఇవన్నియు సిద్ధాంతమునకు సంబంధించిన విషయములు గాబట్టి మనము వాటిని బోధించినయెడల ప్రజలు కళ్ళు తెరచి, పశ్నలు వేసి సత్యవాక్యమును సరిగా తెలుసుకోని వారికి దూరమై పోవుదురను భయ సందేహములు మతశాఖలవారికి వున్నందున, వారు మాకు క్రీస్తు ముఖ్యము గాని, క్రీస్తు బోధనలు ముఖ్యము కాదు అని వాదించుదురు. మరికొందరు మేము మొదటినుండి

ఫలానా శాఖలో వున్నాము కాబట్టి పారంపర్యాచారముగా ఆ పద్ధతులనే అనుసరించు చున్నాము అను దానిని సమర్థించుకొనుటకును, వారిపై ప్రజలకు ఏవిధమైన ద్వేషభావము లేకుండుటకును, క్రీస్తు వా స్వరక్షకుడుగాని సిద్ధాంతము మాకు ముఖ్యముగాదు అని వాదించుదురు. కాని బైబిలు మానవులు కల్పించిన పారంపర్యాచార పద్ధతులను ఖండించు చున్నది. "మనుష్యులు కల్పించిన పద్ధ తులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించు చున్నారు" (మత్తయి 15 : 9). "క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచియుండు వాడు తండ్రిని, కుమారుని అంగీకరించు వాడు. ఎవడైనను ఈ బోధను తేక మీయొద్దకు వచ్చినయెడల వానిని మీ యింట చేర్చుకొనవద్దు; శుభమని వానితో చెప్పువాడు వాని దుష్ట క్రియలలో పాలివాడగును'' (2 యోహాను 1:9-11). దీనిని బట్టి క్రైస్తవులు ''క్రీస్తు బోధకు'' నిలిచి యుండవలెనని తేటగా అర్థమగు చున్నది. అపైన క్రీస్తు బోధను మీరు ప్రశ్నింపవచ్చును. మంచిది.

## క్రీస్తు బోధ

ప్రభువైన క్రీస్తు ఇచ్చిన కొత్త నిబంధనలో వ్రాయబడి యున్న దంతయు క్రీస్తు సిద్ధాంతమే. "పూర్వ కాలమందు నానా సమ యములలోను నానావిధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను" (హెబ్రీ 1:1-2), కాబట్టి దేవుడు క్రీస్తుద్వారాను, క్రీస్తు తన కొత్త నిబంధన వాక్యముద్వారాను నేడు మనతో మాటలాడుచున్నారు. క్రొత్త నిబంధనలో క్రీస్తు స్వయంగా పలికినవి మాత్రమేకాక, అపొస్తలుల బోధలు; కొత్త నిబంధ నంతయు కూడా క్రీస్తు, లేక దేవుడు యిచ్చిన బోధలని గమ నించతగును. క్రీస్తు, దేవునిని గూర్చి ప్రకటించిన విధమున, శిష్యులు క్రీస్తును గూర్చి ప్రకటించిరి (మత్తయి 28 : 20; లూకా 24:47-49; యోహాను 14:16; 16:18; అపొ. కా. 1:1-8). ఒక లేఖనము మాత్రమేకాక ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగినదని పౌలు తిమోతికి వ్రాసెను 2 తిమోతి 2:17). అపొస్తలుల కార్యములు 2వ

అధ్యాయమును మనము చదివినయెడల మూడు వేలమంది యూదులు సువార్తను విని, మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడును బాప్తిస్మము పొందినప్పుడు బైబిలు రికార్డు ఈ విధముగా ఉన్నది. "వీరు అపొస్తలుల బోధయందును సహవాస మందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి" (అపో. కా. 2:42). నిజానికి ఆదిమ సంఘము మొదలుకొని, ఏబోధనైతే దేవుడు క్రీస్తుద్వారా యిచ్చినాడో, అదే బోధను లేక సువార్తను అపొస్తలులు కూడా బోధించుచు, ఐక్యముగా యుంటూ ఒకే నామమున పిలువబడుచు ఒకే సువార్తకు లోబడి యుండిరి. కాని నేడు కేథలిక్‌లు, ప్రొటెస్టాంటులు, నానా విధములైన మతశాఖలుగా విభాగింపబడి యుండు టకు గల ముఖ్యకారణము కొత్త నిబంధన వాక్యమునకు లోబడక, మానవులు తమతమ కల్పిత పద్ధతులను అనుసరించుటయే. పౌలు తిమోతికి వ్రాసిన విధమును పరిశీలింతము. "వాక్యమును పఠించుము; సమయ మందును అసమయ మందును ప్రయాసపడుము. సంపూర్ణ దీర్ఘ శాంతముతో ఉపదేశించుము, గద్దిం చుము, బుద్ధి చెప్పుము. ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులుగలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి యియ్యక కల్పనా కథల వైపుకు తిరుగు కాలము వచ్చును" (2తిమోతి 4:2-3). పౌలు గలతి సంఘమునకు వ్రాయుచు "మేము మీకు ప్రకటించిన సువార్తను గాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక" (గలతీ 1:8, 9).

కాబట్టి క్రీస్తు బోధను విడనాడి, మనుష్యులు కల్పించిన పారంపర్యాచార పద్ధతులను అనుసరించిన యెడల, మనము దేవుని ఆయన కుమారుడైన యేసుక్రీస్తును లేనివారమగుదుము. అలాకాక మనము క్రీస్తు బోధలను అనుసరించిన యెడల అబద్ధ ప్రచారకుల యొక్క దుష్ట క్రియలయందు పాలివారము కాకుండునట్లు మనలను మనము సరిదిద్దుకొనగలము. ఇతరులను గూడా సరిదిద్దగలము.

**–సన్నీ డేవిడ్**

# పరిశుద్ధ యాజకత్వము

## (The Holy Priesthood)

***- John Thiesen***



ఏదెను వనములో ఆదాము హవ్వలు పాపము చేసిననాటి నుండి దేవుని నుండి మానవుడు వేరు చేయబడ్డాడు. దేవుని యెదుట మన ప్రాతినిధ్యము కొరకై యజకత్వము అవసరమాయెను.

**యాజకులు మధ్యవర్తులు :**

దేవునికి మానవునికి మధ్యవర్తిత్వము వహించేవాడు యాజకుడు. మానవులకు ప్రాతినిధ్యము వహిస్తే వారిదరపున బలుల నర్పించుటయే అతని విధి అయ్యున్నది. ఉదాహరణకు మోషే యొక్క సహోద రుడు అహరోను ఒక యాజకుడు. ఏటేటా తన కొరకు, ప్రజల కొరకు పాప పరిహారార్ధ బలులుల నర్పించుచు, విడపించబడే మేక తల మీద తన చేతులుంచి పాపము లనొప్పుకొనేవాడు (లేఖ 15:21). దేవుడు ఏర్పరచినవారు తప్ప ఎవడును తన్ను తాను యాజకుడుగా కాలేడు. మరియు ఎవడును ఈ ఘనత తనకు తానే వహించుకొనేవాడుగాని అహరోను పిలువబడినట్లుగా దేవుని చేత పిలువ బడినవాడై ఈ ఘనత పొందును. (హెబ్రీ 5:4). యూదులలో అహరోనును అతని

సంతతియు మాత్రమే ఈ పని నిమిత్తమై ఏర్పరచబడిన వారు యితరుల దరపున దేవుని యెదుట ప్రాతినిధ్యము వహించు వాడు దయగలవాడై యుండుట ముఖ్యము.

దేవుడు ఇశ్రాయేల జనాంగమును ఏర్పరచక ముందు కూడా ఆయనకు యాజకత్వము వహించే వారుండిరి. ఉదాహరణకు మెల్కినెదెకు, "సర్వోన్నతుని దేవుని యాజకుడని" పిలువబడెను (ఆది.కా. 14:18). అబ్రహాము రాజులను సంహరించి తిరిగి వచ్చుచున్నపుడతడు అబ్రాహామును ఆశీర్వదించెను. ధర్మశాస్త్ర మీయబడక ముందున్న కాలములో కూడా మోషే యొక్క "మామయైన యిత్రో ఒక దహన బలిని బలులను దేవుని కర్పింపగా అహరోనును, ఇశ్రాయేలీయుల పెద్ద బందరును మెషే మామతో దేవుని సన్నిధిని భోజనము చేయవచ్చిరి (నిర్గమ 18:12).

## దేవుని నేటి యాజకులు :

నేటి మన ప్రధాన యాజకుడు దేవుని కుమారుడైన యేసు క్రీస్తు. "ఆయన పరలోకమందు మహామహుని సింహాసనమునకు కుడి పార్శ్వమున ఆసీనుడాయెను'' (హెబ్రీ 8:12). ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపన చేయుటకు నిరంతరము జీవించు చున్నాడు. గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తి మంతుడై యున్నాడు" (హెబ్రీ 7:25). మన పాప పరిహారార్థమై ఆయన తన స్వంత రక్తమునే అర్పించారు. ఆయన సిలువ బలి యాగము అన్ని బలుల కంటె అత్యంత శ్రేష్టమైనది. అవన్నియు ఛాయా రూపకము లైతే, యిది అసలైన బలి. "ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధ పరచబడు వారిని సదాకాలమునకు సంపూర్ణులుగా చేయుచున్నాడు (హెబ్రీ 10:14).

యేసు క్రీస్తు ప్రధాన యాజకుడై యుండగా క్రైస్తవులందరు యాజకులుగా పనిచేయుదురు. వారు యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా యుండుటకు పిలువబడిన వారు క్రైస్తవులు (1 పేతురు 2:5). ఈ ఆత్మ సంబంధమైన బలులలో మన జిహ్వా ఫలమును అర్పించుట దేవుని స్తుతించుట, యితరులకు మేలు చేయుట, అవుసరములలోయున్న వారిని ఆదుకొనుట (హెబ్రీ 13: 15-11) మరియు అందరి కొరకు ప్రార్థనలు విజ్ఞాపనలు చేయుట యుండును (1 తిమోతి 2:1-2). **- జాన్ థీసన్**


# కష్ట సమయములలోను క్రీస్తును ప్రకటించుట
## (Proclaiming Christ in Times of Trouble)

*- Adam Cozant*



''సహోదరులారా, నాకు సంభవించినవి సువార్త మరి ఎక్కువగా ప్రబలమగుటకే సమకూడినవని మీరు తెలిసికొన గోరుచున్నాను. ఎలాగననగా నా బంధకములు క్రీస్తు నిమిత్తమే కలిగినవని ప్రేతోర్యమను సేన లోని వారికందరికి, తక్కువ వారందరికిని స్పష్టమాయెను. మరియు సహోదరులైన వారిలో ఎక్కువ మంది నా బంధకముల వలన ప్రభువు నందుస్థిర విశ్వాసము గలవారై నిర్భయముగా దేవుని వాక్యము బోధించుటకు మరి విశేష ధైర్యము తెచ్చుకొనిరి. కొందరు అసూయ చేతను, కలహబుద్ధి చేతను క్రీస్తును ప్రకటించుచున్నారు. వారైతే నా బంధకములతో కూడ నాకు శ్రమ తోడు చేయవలెనని తలంచుకొని శుద్ధ మనస్సుతో కాక కక్షతో క్రీస్తును ప్రకటించుచున్నారు. వీరైతే నేను సువార్త పక్షమున వాదించుటకు నియమింపబడి యున్నానని యెరిగి ప్రేమతో ప్రకటించుచున్నారు. అయినేమి? మిషచేతనే గాని సత్యము చేతనేగాని, యే విధము చేతనైనను క్రీస్తు ప్రకటింపబడు చున్నాడు. అందుకు నేను సంతోషించుచున్నాను. ఇక ముందును సంతోషింతును'' అని ఫిలిప్పీ 1:12-18లో అ.పౌ. పౌలు వ్రాసాడు.

పౌలు చెరసాలలో వేయబడి నపుడు అతడనేక సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండ వచ్చును. అతడు తన పరిస్థితిని గూర్చి ఆందోళన చెందియుండవచ్చును. తనకు సంభవించుచున్న క్లిష్టపరిస్థితులను గూర్చి ఆందోళన చెందియుండ వచ్చును. లేదా తాను అన్యాయముగా చెరలో వేయబడెనని ఆగ్రహముతో



నిండిన వాడు కావచ్చును. ఏలయనగా అతడు సూక్ష్మంగా సత్యమునే ప్రకటించుచుండెను. అయితే వీటన్నిటిని బట్టి కాక తాను చెరలో యున్నందున ప్రతి స్థలమందును క్రీస్తు ప్రకటింపబడుచున్నందున అతడు ఎంతో ఆనందించాడు. యేసుక్రీస్తు సువార్త రోమాలోని ప్రతి మూలమూల లోను ప్రకటింపబడు చున్నందున అతడు సంతోషించాడు.

వాక్యమును ప్రకటించుటలో సహోదరులు ధైర్యము తెచ్చుకొనిరి. క్రీస్తును గూర్చి సత్యమును అంగీ కరింపని వారు సయితము కక్షచేతగాని, మిషచేతగాని దానినిగూర్చి మాటలాడు చుండిరి. ఏ రీతిగా నైనను క్రీస్తు ప్రకటింపబడు చుండెను.

మనం అతి క్లిష్ట పరిస్థితులలో జీవించుచున్నామను కొన్నపుడు సైతము క్రీస్తు సువార్తను ప్రకటించితేగాని ఫలితము బలముగా యుండదని మనం గుర్తించుకోవాలి. మన విశ్వాస పరి ణామమును ఈ లోకము గమనించు చున్నది. మంచి సమయము లలోను, క్లిష్ట సమయములలోను మన విశ్వాసం ఎట్లున్నది యను దానిని గూర్చి ఈ లోకం పరిశీలించుచున్నది. గనుక పౌలు వలె మనం కష్ట సమయములో కూడా సంతోషించాలి. తద్వారా దేవునికి మహిమ కలుగు తరుణమును మనం మన పరిచర్యలో వినియోగించుకోవాలి.

**ఏడన్ కోజోర్ట్**

# క్రైస్తవుడెవరు?

## (Who is Christian?)

*- Joshua Gootam*



అపొ.కా. 11:26; 26:28; 1 పేతురు 4:16, యెష 62:2.

**పరిచయము :**

“క్రైస్తవుడను పేరును గూర్చి లోకం గందరగోళంగా యుంది”. “ఆ పేరు ఒక వ్యక్తిదే గాని ఒక దేశానిదిగాని, సంఘానిది గాని కాదు”.

“సంఘం క్రీస్తుది గాని క్రైస్తవ సంఘం కాదు”.

**క్రైస్తవులు కానివారు :**

1) సత్పురుషు లందరు క్రైస్తవులు కారు:

నైతిక సత్ప్రవర్తన క్రైస్తవుని లక్షణమే గాని, దాని వలన మాత్రమే ఒకడు క్రైస్తవుడు కాజాలడు.

కొర్నేలి సత్ప్రవర్తనుడే అయినను, అతడు రక్షణ పొందవలని వచ్చింది, అపొ.కా. 10, 11 అధ్యా. మంచివాడనబడే వానికి కూడ రక్షణ అవసరం.

2) భక్తిపరు లందరు క్రైస్తవులు కారు:

ఏథైన్సు పురప్రజలు బహు భక్తి గలవారు. అపొ. కా. 17 : 22.



అన్ని మతాల్లోను భక్తిపరులున్నారు గాని వారి భక్తి సద్భక్తి కాదు. యాకోబు 1:27.

3) మతశాఖలవారు క్రైస్తవులు కారు:

ఏదో ఒక సంఘంలో (శాఖలో) చేరిపోతే క్రైస్తవులమైపోలేము, క్రీస్తు తన స్వరక్తం యిచ్చి తన సంఘాన్ని కొన్నారుగాని ఒక శాఖను కాదు. అపొ. కా. 20:28.

**క్రైస్తవుడనగా :**

1) ఒక నూతన సృష్టి. 2 కొరింథి 5:17.

అతడు కొత్తగా జన్మించినవాడు. యోహాను 3:3–5.

క్రొత్త జీవితాన్ని జీవించేవాడు. కొలస్స 3:1–9.

క్రీస్తు రాజ్యపౌరుడు, కొలస్స 1:13.

2) క్రీస్తు శరీరంలో ఒక అవయవము. 1 కొరింథీ 12 : 20. ఒకని కొకరు అవయవముల వంటివారు. (రోమా 12 : 5). శరీరమే సంఘము గనుక క్రైస్తవుడు క్రీస్తు సంఘసభ్యుడు. ఎఫెసీ 1:23. మతశాఖలతో పొత్తులేనివాడు. 2 కొరింథీ 6:18.

3) క్రీస్తులో యున్న వాడు : క్రీస్తులోనికి బాప్తిస్మం పొందిన వాడు. రోమా 6:3, 4; గలతీ 3:27; 1 పేతురు 3:21.

ఆయనతో పాతి పెట్టబడి ఆయనతో లేపబడినవాడు. కొలస్స 2:12, క్రైస్తవుడు మరణ పర్యంతము క్రీస్తులో నిలిచి యుండువాడు, యోహాను 15:4; ప్రకటన 2:10.

**– జాషువా గూటం**

# వారములో మొదటి దినము

## (The First Day of the Week)

***- J.C. Choate***

ప్రతి వారములోను ఏడు దినములున్నవి అయితే దేవుని ఏ దినమున క్రైస్తవుడు ఆరాధించవలెను? ఏదైనా ఒక దినము ఆరాధన దినముగ ప్రత్యేకింపబడేనా ? బైబిలు ఏమి బోధించుచున్నది?

ధర్మశాస్త్ర ప్రకారము యూదుల ఆరాధన దినము సబ్బాతు దినము. మనము ఇతర మతములలో చూచిన ముస్లిములు శుక్రవారమును, బౌద్ధులు, 'పోయా' దినమును ఆరాధించెదరు. అయితే క్రైస్తవుల సంగతి ఏమి? ఆరాధన చేయు దినము ఏదైనను సరియైనదేనా?

మనలో అనేకులు యూదుల చట్టబద్ధమైన సబ్బాతు దినము ఇంకను అమలులో నున్నదని చెప్పుదురు. అయితే అది యూదులకు మాత్రమే యియ్యబడెనని గమనించుము (నిర్గమ 20:1-17), మనకు యియ్యబడిన ధర్మశాస్త్రము కంటె అది వేరైనది, అది నెరవేర్చబడినది, తొలగించబడినది (యోహాను 1:17 మత్తయి 5:17-19). క్రీస్తు సబ్బాతు నాచరించెను. ఏల యనగా ఆయన వేరొక చట్టము క్రింద జీవించి మరణించెను. ఆ దినమును ఆచరించవలసినదిగా క్రీస్తు ఒక్కసారి కూడ ఆజ్ఞ యివ్వలేదని గుర్తుంచు కొనుట మంచిది. అపొస్తలులు కూడ ఆజ్ఞ యివ్వలేదని గుర్తుంచుకొనుట మంచిది. అపోస్తులులు కూడ దాని నాచరించలేదు ఆజ్ఞాపించలేదు. పౌలు సబ్బాతు దినమున సమాజ మందిరము లలో ప్రవేశించెను గాని ఆరాధించుటకు వెళ్ళలేదు. అయితే అతడు ఎందుకు వెళ్ళెను? దేవుని వాక్యమును బోధించుటకు వెళ్ళెను. అతని ఉద్దేశమును యూదులు కనుగొనిన తరువాత, అతనికి యూదుల దేవాలయములో ప్రవేశము లభించక పోయెను.

కేథలిక్కులు ఆరాధన దినమును మార్చివేసిరి యని చెప్పువారు కొందరు న్నారు. బైబిలును మేము యిచ్చితిమని కేథలిక్కులు ఆరోపించు కొందురు. అయితే యీ రెండు - అబద్ధమే, క్రీస్తు

ధర్మశాస్త్రము క్రిందనున్న వారెన్నడును సబ్బాతును ఆచరించినట్లు బైబిలు ఎక్కడ బోధించుట లేదు, అట్లు చెప్పుట లేదు.

సత్యవాక్యమును మనము సరిగ విభజింప గలిగి (2 తిమోతి 2:15), మోషే ధర్మశాస్త్రమునకు, క్రీస్తు ధర్మ శాస్త్రమునకును గల భేదమును గ్రహించినప్పుడు, మోషే చట్టముతో కూడ సబ్బాతు దినము ఎత్తివేయ బడెనని (2 కొరంథీ 3:6 – 16), క్రీస్తు చట్టము ఒక (కొత్త దినమును అనగా ఆదివారమును ఆరాధన దినముగ ప్రవేశపెట్టెనని చూడగలము. అపొ.కా. 15:13–19 వరకు చదివిన 50 యొడల అన్య జనులలో నుండి క్రైస్తవులయిన వారిని సుబ్బాతు నుండియు మోషే చట్టము నుండియు – పరిశుద్ధాత్ముడు విడుదల చేసెనని గ్రహించ గలవు.

ఆదివారమును గూర్చి, వాక్య ప్రకారము లేని అనేక అభిప్రాయ ములను నీవు పొందక ముందు కొన్ని సంగతులను చూపించగోరుచున్నాను. మొదటిది వారములో మొదటి దినము క్రైస్తవ సబ్బాతు దినము కాదు. అది విశ్రాంతి దినము కాదు ఆచరించ వలసిన దినము కూడ కాదు. ఆది పరిశుద్ధ దినము కాదు. అయితే అదేమిటి? అది క్రైస్తవులు సమాజముగ కూడుకొని దేవుని నారాధించుటకు ప్రత్యేక పరచబడిన ప్రభువు దినము : పాత నిబంధన సబ్బాతుతో దానికి ఏమియు పోలికలు లేవు.

**ఆదివారమును గూర్చి వాక్యమేమి చెప్పుచున్నది గమనించుము.**

1. ఆదివారమున క్రీస్తు సమాధి నుండి లేచెను (మత్తయి. 28:1–7). ఆయన పునరుత్థానుడైన తరువాత ఆదివారమున తన శిష్యులను రెండు సార్లు కలిసి కొనెను (యోహాను 20:1, 19,26).
2. పరిశుద్దాత్ముడు పెంతెకోస్తు దినమున కుమ్మరింపబడెను. అది ఆదివారము (అపొ.కా. 2:1–4) అది మనకెట్లు తెలియును? ఏలయనగా పెంతెకోస్తు ఎల్లప్పుడు వారము మొదటి దినముననే వచ్చును
3. మొట్ట మొదటిగా సువార్త వారములో మొదటి దినమున ప్రకటించబడెను.
4. సంఘము ఆదివారమున స్థాపించ బడెను (అపొ.కా. 2: 38–47)
5. ఆదివారమున వేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పాలు

మరునాడు వెళ్లనై యుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాట్లలాడు చుండెను (అ.పొ.కా 20:7).

6. ఆదివారమున క్రైస్తవుల కానుకల నీయవలెనని చెప్పబడెను. " పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. నేను వచ్చినప్పుడు చందా పోగు చేయకుండ ప్రతి ఆదివారము మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యెద్ధ కొంతసొమ్ము, నిలువ చేయవలెను" ( 1 కొరింధీ 16: 1-2). ఇది బహిరంగ సమావేశము అని పౌలు చెప్పిన మాటలను బట్టి గ్రహింపగు చున్నది. ఆరాధన దినము కాని యెడల పౌలు క్రైస్తవులను ఆదివారము కేవలము చందా నిచ్చుటకే ఎందుకు కూడుకొన వలెనని చెప్పెను? సబ్బాతు దినమును యింకను ఆచరించు వారు పౌలు బోధను గ్రహింపక యున్నారా? అయితే ఎందుకు గ్రహింపక యున్నారు ?

7. ఆదినము సమీపించిన కొలది క్రైస్తవులు సమాజము గా కూడుకొనుట మానరాదు (హెబ్రీ 10:25). ఆ దినము ఆదివార దినము యోహాను దానిని ప్రభువు దినమని చెప్పెను (ప్రకటన 1:10). అది ఆరాధన దినము, ప్రభువును వెనుక నుంచుట కంటే ముందు నుంచు దినము .

ఇంకను పాత నిబంధన ననుసరించువారు రోమ7:1-7; 2 కొరింధీ 3వ అధ్యాయము ఎఫెసీ 2 కొలస్స 2 చదువవలెను. మనము మోషే ద్వారా కలిగిన ధర్మ శాస్త్రము క్రిందలేము గాని క్రీస్తు ధర్మశాస్త్రము. క్రింద యున్నామని గ్రహించవలెను. అయన చట్ట ప్రకారము ఉన్నట్టి దినమందు ఆయనను ఆరాధించెదము. గాక, దాని కంటే తక్కువైన దానిని ప్రభువు అంగీకరించడు.

**-జె.సి. ఛోట్**



# ప్రభు రాత్రి భోజనము

## ( The Lord's Supper)

*- Shane Fisher*



క్రీస్తు అధికారమునకు లోబడి యుండవలెనని ఆరాధనలో ఆయన కోరునట్లు చేయవలెనని దేవుడు కోరుచున్నారు. దానిని ఆయన వాక్యములో మనకు బయలుపరచి యున్నారు (యోహాను 4:23-24). దేవుని బిడ్డలవలె ప్రతి ఆదివారమున మనము కూడుకొని ప్రభువు రాత్రి భోజనము నాచరించుట ఎంత ఆశీర్వాదకరమో!

**ప్రభు రాత్రి భోజనము యొక్క అధికారము :** మనము విశ్వాసముతో నాచరించిన యెడల దేవుని సంతోష పెట్టుదుమని మనమెరుగుదుము (హెబ్రీ 11:6; రోమా 10:17). దేవుడు కోరునదేదో మనం తెలుసుకోవాలంటే దానిని ఆయన తన గ్రంథ ములో బయలుపరచియుండాలి. ఆయన దాని అట్లు చేసారు. (1కొరింథీ 2:10-12).

**ప్రభు రాత్రి భోజనము యొక్క ఆరంభము :** ప్రభువు రాత్రి భోజనము యొక్క ఆరంభమెట్లున్నది? యేసును ఆయన శిష్యులును ఒక మేడగదిలో పస్కా పండుగను ఒక గురువారం రాత్రి ఆచరించుచుండిరని బైబిలు తెలియ జేయుచున్నది. పస్కా నాచరించిన

తరువాత యేసు ప్రభు రాత్రి భోజనము నారంభించారు (లూకా 22:14-16).

**ప్రభు రాత్రి భోజనములో వుండ వలసిన పదార్థములు :** అవి రెండు : మొదటిది పులియని రొట్టె. పస్కానాడు పులిపిండి అంతయు ఇంట బయట యుంచవలెను గనుక వారు పులియని రొట్టెను వినియోగించారు (నిర్గమ 12:1-19). అదే రీతిగా ప్రభు రాత్రి భోజన సందర్భములో వారు 'పులి'ని వినియోగించియుండరు. మరియు యేసు మోషే ధర్మశాస్త్రము నెన్నడు మీరలేదు (హెబ్రీ 4:15).

రెండవదిగా వారు ద్రాక్షారస మును వాడిరి. పాలస్తీన దేశమంతా ద్రాక్ష పండ్ల రసమును తీసే గానుగలుండేవి. ఈ ద్రాక్షపండ్ల రసము యేసు రక్తముకు సాదృశ్యముగా ఈయబడి నది (మత్తయి 26:28).

**ప్రభు రాత్రి భోజనమునెప్పుడు ఆచరించాలి?** యేసు ఈ లోకంలో యుండగా ఆయన సమస్తమును బయలుపరచలేదు (మత్తయి 18:18; యోహాను 16:13; 1 కొరింథీ 7:12; 14:3). అపొస్తలుల ద్వారా ఆయన సాధించబోయేది ఆయన ఇంకా చాలా వున్నవి. అది బయలుపరచ లేదు. ఆయన సిలువపై మరణించిన తరువాత ఆయన చిత్తము అమలు లోనికి వచ్చును (హెబ్రీ 9:15-17). ఆయన ఈ లోకంలో యుండగా అది ఎప్పుడు ఆచరించబడాలో ఆయన చెప్పక పోయినను, అపొస్తలులు పరి శుద్ధాత్మ ద్వారా సర్వసత్యములోనికి నడిపించ బడిరని ఎరుగుదుము (అపో.కా. 16:13).

త్రోయలోని సహోదరులును, పౌలును త్రోయలో ఆదివారమున ప్రభు రాత్రి భోజనము నాచరించు టకు కూడుకొనిరి యని తెలిసికొన గలము (అపో.కా. 20:7). ఆదివార మునసే ఎందుకు?

1. అది ప్రభువు సమాధి నుండి తిరిగి లేచిన దినము.
2. అది సంఘము ప్రారంభించ బడిన దినము (మార్కు 16:22). అపో.కా. 2:1-47.
3. అది ప్రభువు దినమని పిలువ బడెను (ప్రకటన 1:10).

**ప్రభు రాత్రి భోజనములో పరీక్షించుకొనవలెను :** మనము సంఘ ముగా కలసి ఆరాధించునప్పుడు ఆది వారమున ప్రభు రాత్రి భోజనము నాచరింతుము. యోగ్యముగా ఆచ రించుచున్నామో లేదో పరీక్షించుకొన

వలెనని బైబిలు మనకు ఆజ్ఞాపించు చున్నది (1 కొరింథీ 11:25-26). ప్రభువు యొక్క త్యాగమును జ్ఞాపక ముంచుకొనుచు దానిని నాచరించ వలెను.

ప్రభువు యొక్క మరణమును స్మరించుచు గతమును ఆలోచించ వలెను. ప్రభువు యొక్క ఆగమనమును అపేక్షించుచు దానిని నాచరించ వలెను (1 కొరింథీ 11:26). "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్లా ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురించు దురు".

యోగ్యమైన రీతిగా ప్రభువు రాత్రి భోజనమును ఆచరించవలెను (1కొరింథీ 11:27-29). ప్రభువు యొక్క శరీర, రక్తములను జ్ఞాపకము చేసికొనుచు దానిని చేయునప్పుడు యోగ్యముగా ఆరాధింతుము.

**ప్రభు రాత్రి భోజనము నెంత తరచుగా ఆచరించాలి?** దానిని ఎప్పుడు ఆచరించినా పరవాలేదని వాదించే వారు నేడు అనేకులున్నారు. కొన్ని డినామినేషన్ల వారు సంవత్సరానికొక సారి, ఆరు నెలలకొకసారి, మూడు నెలలకొకసారి, నెలకొకసారి ఆచరించే వారున్నారు. దానికి బైబిలు ఆధారము యేమీ లేదు. దేవుడేమి చెప్పారు? సంఘముగా కూడి వచ్చే సమయమొకటి యున్నది. క్రైస్తవులు సంఘముగా కూడి వచ్చుటను గూర్చి 1 కొరింథీ 11లో పౌలు చెప్పుచున్నాడు. వారు కూడుకొనుట అధికార యుక్తమైనది. పౌలు కొరింథులో యేమి బోధించెనో అంతటా అదే బోధించెను (1 కొరింథీ 4:17). ఇలా కూడి వచ్చుటలో యున్న ప్రయోజనమేమిటి? వారు ప్రభు రాత్రి భోజనము నాచరించుటను కూడి వచ్చిరి (1 కొరింథీ 11:20; అపొ.కా. 20:7).

అది ప్రభువు దినము (ఆది వారము) గనుక వారు కూడుకొను చుండిరి. (ప్రకటన 1:10).


అందువలన అపొస్తలుల తరువాత కూడ సంఘములు ప్రతి ఆదివారమున కూడుకొనుచు ప్రభురాత్రి భోజనము నాచరించు చుండిరి. చరిత్ర కారులు కూడ యిదే చెప్పుచున్నారు. అది దైవానుమతి బడసినది. మనము బైబిలునుబట్టి నడుచు కొనగోరిన యెడల ప్రతి ఆదివారము ఆరాధనకు కూడుకొని ప్రభురాత్రి భోజనము నాచరింతుము. యిది దైవానుసారము బడసిన విధానము.

**- షేన్ ఫిషర్**

# మానవుడు దేవునియొద్ద దొంగిలునా ?

## (Will a Man Rob God? )

*- J.C. Bailey*



ఇదోక తెలివితక్కువ ప్రశ్నవలె అగుపడును. మానవుడు దేవుని యొద్ద ఎట్లు దొంగిలగలడు? పూర్వము లిఖించబడిన సంగతు లన్నియు మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెనని మనకు చెప్పబడినది (రోమా 15:4). మలాకీ 3:8-10 లో ఇశ్రాయేలీయులు దేవుని యొద్ద దొంగిలుచున్నారని చెప్పబడినది. వారు దేవునియొద్ద ఎట్లు దొంగిలిరి? వారు పదియవ భాగమును, ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలిరని ప్రవక్త చెప్పుచున్నాడు.

భారతదేశంలో దేవుని పని నిమిత్తము లక్షల కొలది డాలర్లు పలు సంఘములకు, సహోదరులకు ఇయ్యబడుచున్నవి. ఈ పనిలో రెండు సంగతులు

ప్రాముఖ్యమైనవి: ప్రజలకు దేవునిగూర్చి బోధింప బడాలి. ప్రజలు నిజ దేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలి.

ఒకడు సువార్త పని విషయమై సహాయము నందుకొని, సంఘపు పనిని జరిగించని యెడల అతడు సంఘము యొద్ద, దేవునియొద్ద దొంగిలిన వాడవుతాడు.

మాకు ఏవిధమైన సపోర్టు లేదని కొందరు నాకు ఉత్తరాలు వ్రాస్తూ యుంటారు. అమెరికా సపోర్టు లేదని వారి ఉద్దేశ్యము. పౌలుకు అమెరికా నుండి ఎవరు డబ్బు పంపలేదని మీకు తెలియదా ? అతడు చాల గొప్పపని చేయుచుండెను. అతని దగ్గర డబ్బు అయి పోయినది. అతడేమి చేసాడు? అతడు తన చేతులతో కష్టపడి పని చేసాడు. మనకు అన్ని విషయ ములలో మాదిరి చూపుటకు అతడట్లు చేసాడు (అపో.కా. 20 : 34-35). మనము పీల్చు గాలి కూడ దేవుని యొక్క బహుమానమే (అపో.కా. 17:28). ఉబ్బసముతో బాధపడు చున్న వానిని నేను చూచినప్పుడు, సుళువుగా గాలి పీల్చుకొనే అవకాశమిచ్చి నందుకు నేను దేవుని స్తుతింతును. చక్కెర వ్యాధి (Diabetes) తో బాధపడుచున్న వానిని నేను చూచినప్పుడు, నేను సుళువుగా అన్ని ఆహార పదార్థములను తినగలుగు చున్నందున దేవుని స్తుతింతును.

మతశాఖలు ఆయా శాఖల ద్వారా దేవుని సేవించుటకు ప్రయత్నించు చున్నారు గనుక వారు దేవునియొద్ద దొంగిలుచున్నారు. మనము ఆయనను సంఘము ద్వారా సేవించాలి (మత్తయి 16:18; ఎఫెసీ 3:20-21). డినామినేషన్లన్నియు కలసి క్రీస్తు సంఘమవుతా యని వారంటారు. అయితే ఒకే ఒక్క శరీరమున్నది (ఎఫెసీ 4 : 4; 1:22-23). మనము మానవ కల్పిత నామముల ద్వారా దేవుని దొంగిలించరాదని ఖండితముగా ఆజ్ఞాపింప బడి యున్నాము (కొలస్స 3:17). క్రీస్తు నామముద్వారానే మనము రక్షింపబడ గలము (అపో. కా. 4:12). క్రీస్తు నామము ద్వారాను, క్రీస్తు సంఘము ద్వారాను పని చేయకపోవుట వలన మతశాఖలు దేవునియొద్ద దొంగిలు చున్నారు.

దేవుడు మనకు అనుగ్రహించిన ఆర్థిక వనరులద్వారా ఆయన పనిని జరిగించకపోవుట వలన మనమును దేవునియొద్ద దొంగిలుచున్న వారమగుదుము. ఎవరైనా సువార్త విషయం నీకు ఆర్థికంగా సహా యము చేయుచున్న యెడల నీవా పనిని జరిగించకపోతే నీవును దేవుని యొద్ద దొంగిలువాడవే,

**-జె.సి. బెయిలీ,**

# అననీయ యొక్క పాపము

## (The Sin of Ananias)

*- Don Jackson*



అననీయ యొక్క పాపము, వెంటనే దానికి కలిగిన శిక్ష పాత నిబంధన గ్రంథములోని నాదాబు, అబీహు (లేవీకాండము 10 : 1-2) ఉజ్జా (2 సమూయేలు 6:6 -7) లను మనకు జ్ఞాపకము చేయుచున్నది. ప్రతి వ్యక్తియు దేవుని యొక్క ఆజ్ఞలను, కట్టడలను గౌరవించుచు, వాటికి విధేయులై యుండాలి. దేవుని ఆజ్ఞలకు అవిధేయులైన వారి కొరకు శిక్ష యేర్పాటు చేయబడింది. అననీయ యొక్క తప్పిదము, తొందర పాటుగ



ఉజ్జా చేసిన పని, నాదాబు, అనేబీహులు ఉద్దేశ పూర్వకముగ చేసిన పొరబాటు సామాన్యమైనవా? అననీయ చేసిన పాపము చిన్న అబద్ధముగ కనబడి నప్పటికీని అది ఎంత ఘోరమైనదో ఈ దిగువ నీయబడిన కొన్ని అంశముల ద్వారా మనకు విశదమగుచున్నది.

లూకా వ్రాసిన దానిని బట్టి చూచిన అననీయ, సప్పీరాలు వారికి కలిగిన భూమిలో కొంత అమ్మి, దాన్లో కొంత డబ్బును వారి కొరకు దాచుకొని మిగిలిన దానిని అపొస్తలుల పాదముల యొద్ద ఉంచిరి. కొంత డబ్బును దాచుకొనుట ద్వారా పరిశుద్ధాత్మకు విరోధముగ అబద్ధమాడుటకు సాతాను అననీయను ప్రోత్సాహించెనని పేతురు ఎరిగిన వాడై ఈ విధముగ చెప్పెను. “ఆస్థి, ధనము అననీయది”. కాని అతడు దేవునికి విరోధముగ అబద్ధమాడుటకు నిశ్చయించుకొని నందున వెంటనే అననీయ పడి మరణించెను (అపొ.కా. 5:1-11).

అననీయయొక్క సంఘటనను బట్టి అనేక ప్రశ్నలు మనకు కలుగ వచ్చు. అంత చిన్న తప్పిదమునకు అంత పెద్ద శిక్ష అననీయకు ఎందుకు సంభవించెను? భూమిని అమ్మిన మొత్తము సొమ్మంతయు విరాళముగ ఈయకుండుట దేవునికిని, పరిశుద్ధాత్మకును వ్యతిరేకముగ అబద్ధమాడుట యెట్లు పరిగణింపబడును? అననీయ తన సొమ్ముతో తాను చేయ నాశించిన రీతిగ చేయుట కొరకు కొంత సొమ్మును ఎందుకు తాను దాచుకోలేదు?


ఈ అంశములోని ప్రాముఖ్యమైన విషయమంతయు “అపహరింపక' (తీతు 2.10) అనే మాటపై ఆధారపడి యున్నది. కనుక దీనినిబట్టి ఆ సొమ్ము అంతయు పూర్తిగ దేవునికే చెందవలసియున్నదని తెలియుచున్నది.

**- డాన్ జేక్సన్.**

# బీదలకిచ్చుటకు కన్నులు మూసికొనకుము

## (Don't hide your Eyes from the Poor)

***- Donald Z Underwood***



"బీదలకిచ్చువానికి లేమి కలుగదు. కన్నులు మూసుకొనువానికి బహు శాపము కలుగును'' (సామెతలు 28:27)

దయచేసి బీదలను జ్ఞాపకము చేసుకొనుడి. నిత్యవసర వస్తువులు, ఆహార ధాన్యములు, కరెంటు, పెట్రోలు మొ॥లగున వన్నిటి ధరలు పెరిగిపో యాయి. ఈ ధరల పెరుగుదల వలన బీదలు బహుగా బాధపడు చున్నారు. కొందరు తమ పనులను, ఉద్యోగాలను కోల్పోయారు.

"కన్నులు మూసుకొను వానికి" అనగా ప్రజల యొక్క అవసరాలను చూడకుండా తన ముఖము త్రిప్పుకొను వానిని సూచించుచున్నది. ఈ లోకంలో ప్రజలను, ప్రభుత్వ ములను ప్రజల అవుసరములను తీర్చకుండా ముఖము త్రిప్పుకొంటారు. ప్రభుత్వములు అన్యాయముగా యుండి బీదల అవసరాలను తీర్చకుండా తిరిగి పోవును. యిది విచారము.

మనము బీదలకిచ్చునప్పుడు, నిరుద్యోగులైనను ప్రభువు చిత్తము చేయుటకు ఉపకరించువారికి సహాయము చేసిన యెడల దిగువ సంగతులను మనం గమనించుకోవాలి. "మీరు చేసిన కార్యమును, మీరు పరిశు ద్ధులకు ఉపచారము చేసి యింకను ఉపచారము చేయుచుండుటచేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరుచుటకు దేవుడు అన్యాయస్థుడు కాడు" (హెబ్రీ 6:10) నీకు ప్రేమలేదని దీని అర్థమా? కష్టపడి పనిచేయుచు కూడ బీదవారైన వారికి నీవు సహాయము చేయాలి.

కొరింథులో యున్న సంఘానికి పౌలు ఇట్లు చెప్పాడు "మరియు అన్నిటి

యందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధిగలవారై ఉత్తమమైన ప్రతి కార్యము చేయుటకు దేవుడు మీయెడల సమస్త విధములైన కృపకు విస్తరింపజేయగలడు: ఇందు విషయమై అతడు వెదజల్లి దరిద్రులకిచ్చెను. అతని నీతి నిరంతరము నిలుచునని వ్రాయబడియున్నది'' (2కోరింథీ 8:9-10). తన అనుదినాహారము కొరకు కష్టపడువాడు బీదవాడని గ్రీకు మాట ఇక్కడ చెప్పుచున్నది.

ఇచ్చుట జీవితంలో ప్రశస్తమైన గుణము. వారు కష్టజీవులైన బీదవారైనా, యేమీ లేనివారైనా వారికిచ్చుట చాలా ప్రాముఖ్యము. ఇక్కడ "ఇచ్చెను" అనుట కడా ప్రాముఖ్యము. ఇక్కడ ఒకని ఆత్మకు అవుసరమైన వాటిని ఇచ్చుట లేదా సరఫరా చేయుట సూచించబడు చున్నది. నీవెట్లు ఇచ్చుచున్నావు? నీవు ఇచ్చుట ద్వారా ఒకరి కుటుంబానికి మేలు జరుగుచున్నదా? లేదా? ప్రభుత్వాన్ని సంతోషపరచుటకు ఇచ్చు చున్నావా? ఆలోచించుకొనుము.

క్రైస్తవులవలె మనం బీదలతో సంబంధము కలిగి యుండాలి. వారిని తమ అవుసరములలో సహాయపడాలి. మనము సంపాదించు దానిని బట్టి బ్రతుకుదుము గాని మనం ఇచ్చు దానిని బట్టి జీవించుదము" అని విన్స్టన్ చర్చిల్ ఒకమారు చెప్పాడు. నీవు వందమందికి సహాయం చేయలేకపోతే ఒక్కరికైనా సహాయం చెయ్యి!

ఇచ్చు వానిగా యుండుట వలన గృహము ఆశ్చర్యకరంగా, సంతోషంగా యుండాలి. మనం మన స్వార్థాన్ని గాక యితరులను గూర్చి ఎక్కువ ఆలోచించుదాము. మీరును అలాగున కష్టపడి బలహీనులను సంరక్షింప వలెననియు, పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యము. అని మన ప్రభువైన యేసు చెప్పిన మాటలను జ్ఞాపకము చేసికొనవలెనియు అన్ని విషయములలో మంచి మాదిరి చూపితినని" ప్రభువు చెప్పిన మాటలను లూకా అపొ.కా20:35లో లూకా మనకు జ్ఞాపకము చేసాడు. వ్యక్తిగతముగాను, సంఘముగాను కూడా మనము సహాయము చేయాలి ఇది బోధించు చున్నది. బీదులకిచ్చువానికి లేమి యుండదు అని ప్రభువు వాగ్దానము చేసారు. ఇచ్చువారిని పైకి దేవుని ఆశీర్వాదములు ఎల్లప్పుడు వచ్చును.

మనము నిజంగా బీదలకు సహాయము చేసినప్పుడు మన ప్రపంచాన్ని ఆహ్లాదకర ప్రదేశముగా మార్చుచున్నాము. నీవు ప్రజలకు వెలుగుగా యుండుము!

**-డోనాల్డ్ అండర్వుడ్**

# అన్యభాషల ప్రయోజనము

## (The Purpose of Tongues)

*- Roger Dickson*

మొదటి శతాబ్ధపు సంఘమునకు దేవుడు విదేశీ భాషలను మాట్లాడే పరిశుద్ధాత్మ వరాన్ని అనుగ్రహించారు. ఆభాష వారు యిదివరలో నేర్చుకొన్నట్టిది కాదు. వేరే భాష గనుక అన్య భాషయని చెప్పబడినది. గాని ఆభాషను ఎరిగిన వారున్నట్లయితే వారికది అర్థమయ్యే భాష. - పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన అపొస్తులులందరు అన్యభాషలతో మాట్లాడ సాగిరి. గాని జనసమూ హములో యున్న "ప్రతి మనుష్యుడు తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి". "ఇదిగో మాటలాడు చున్న వీరందరు గలిలయులు కారా? మనలో ప్రతి వాడుతాను పుట్టిన దేశపు భాషతో వీరు మాటలాడుట మనము వినుచున్నామే; వీరు మన భాషలతో దేవుని గొప్ప కార్యములు వివరించుట వినుచున్నా మని చెప్పుకొనిరి" (అపో.కా. 2:5-12). మొదటి శతాబ్ధపు సంఘమునకు అనుగ్రహింపబడిన అన్యభాషల వరమునకు మూడు ప్రయోజనములు కలవు, ఆ ప్రయోజనములు నెరవేరగానే, అద్భుతరీతిగా అన్యభాషలలో మాటలాడే వరము నిలిచిపోయెను.

**అన్యభాషలు ఒక సూచక క్రియ :**

విదేశీ (అన్య) భాషలతో మాటలాడుట పరిశుద్ధాత్ముడు అనుగ్రహించిన అద్భుత వరము . నమ్మిన వారి వలన సూచక క్రియలు కనబడునని యేసు తన అపోస్తలులకు వాగ్ధానము చేసారు (మార్కు 16:17). ఆదిమ శిష్యులు "బయలుదేరి వాక్యమంతటా ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచు చుండెను" (మార్కు 16:20). "దేవుడు తన చిత్తానుసారముగా సూచక క్రియల చేతను, మహత్కార్యముల చేతను, నానా విధములైన అద్భుతముల చేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుట చేతను వారితో కూడ సాక్ష్యమిచ్చు చుండగా వినిన వారిచేత (వాక్యము) మనకు దృఢపరచబడెను" (హెబ్రీ 2:4).

క్రైస్తవ్యము దేవుని వలన కలిగిన దని యితరులు నమ్మటకు అన్యభాషలు మొదలైన యితర అద్భుత వరములు సూచనగా ఇయ్యబడెను. ఒకడు యిది వరలో ఎన్నడు నేర్చుకొనని వేరే భాషలో మాట్లాడునప్పుడది అవిశ్వాసులకు ఒక సూచనగా యుండాలని దేవుడు కోరెను. "కాబట్టి భాషలు విశ్వాసులకు కాదు, అవిశ్వాసులకే సూచకమై యున్నది" (1 కొరింథీ 14:22). దేవుడు సంఘములో అద్భుతరీతిగా పనిచేయుచున్నారని తెలియజేయుటకు అన్యభాషలు బహిరంగ ప్రదర్శనయై యుండెను. అవిశ్వాసులు తామెరిగిన మిత్రులు మున్నెన్నడు నేర్చుకొనని ఇంకొక భాషతో మాటలాడుట చూచారు. అందు వలన విశ్వాసులైన వారితో దేవుడు న్నాడని నిరూపించుటకు అవిశ్వాసులకు భాషలు ఒక సూచనయై యుండెను.

**క్షేమాభివృద్ధి కలుగ జేయుటకు భాషలు ఇయ్యబడెను:**

"భాషతో మాటలాడువాడు తనకే క్షేమాభ్రుద్ధి కలుగ జేసికొనును" (1 కొరింథీ 14:4). ఒకడు వేరే భాషతో మాట్లాడు చుండగా దాని భావార్ధము (అనువాదము) చెప్పువాడు లేని యెడల, భాషమాటలాడు వాడే క్షేమాభివృద్ధి నొందును. భావార్ధము చెప్పువాడు లేని సందర్భాన్ని గూర్చి 1 కొరింథీ 14:4లో చెప్పబడెను. అట్టి సందర్భాల్లో భాషతో మాటలాడు వాడు మౌనముగా యుండాలని పౌలు హెచ్చరిం చాడు, ఏలయనగా ఒకడు అన్యభాషతో మాట్లాడితే తనకు క్షేమాభివృద్ధి కలుగ జేసికొనునుగాని, కూడివచ్చిన వారికతడు ఇబ్బంది కలుగ జేయును. అయితే తర్జుమాదారుడున్న ట్లయితే సంఘమంతా ఉపదేశము (క్షేమాభివృద్ధి) పొందును.

**సువార్త వ్యాప్తి కొరకు భాషలు ఉపయోగ పడెను :**

ఆదిమ క్రీస్తు సంఘాల్లో వివిధ భాషల వారుండుటయే గాక, వారు సర్వలోకానికి వెళ్లి సర్వ జనాంగములకు సువార్త ప్రకటించాలని ఆజ్ఞాపింపబడిరి (మత్త 28:19-20). ఏదైనా కొత్త ప్రాంతపు భాషలో బోధించాలన్నా, ఉపదేశించాలన్నా, ఆ ప్రాంత భాష నేర్చు కొనుటకు 6 నెలల నుండి ఒక సంవత్సర కాలము పట్టును. ఏ ప్రాంత ము వెళ్లినా పౌలు అక్కడ కొంతకాలం వుండి ఆ భాష నేర్చుకొనుటకు అతనికి వీలుపడింది. అట్టి సమయం అతను వెచ్చించగలడా? "నేను మీ యందరి కంటె ఎక్కువగా భాషతో మాటలాడు చున్నాను; అందుకు దేవుని స్తుతించుచున్నానని" అతడు వ్రాసాడు

(1 కొరింథీ 14:18).

పరిశుద్ధాత్మవలన అతడు నేర్చుకొనని అనేక భాషలతో మాటలాడే వరాన్ని పౌలు పొందాడు. అట్టి అద్భుత వరము వలన అతడును, మిగతా సువార్తికులును మొదటి శతాబ్ధములోనే ప్రపంచ మంతా సువార్త చాటుటకు వీలు పడింది. యేసు వారికాజ్ఞాపించిన దానిని నెరవేర్చు నిమిత్తము వారు సర్వలోకానికి వెళ్లిరి. ఆకాశము క్రిందనున్న సమస్త సృష్టికి అన్యభాషల వరము వలన వారు సువార్త ప్రకటింపగలిగిరి (కొల్స 1:23).

**అన్యభాషలు నిలిచిపోయెను:**

దేవుని వాక్యమును స్థిరపరచుటకుగాను మొదటి శతాబ్ధములో ఇయ్యబడిన అద్భుత వరములు, అన్య భాషలతో సహా అన్నియును నిలిచి పోయెనని క్రొత్త నిబంధన బోధించు చున్నది. ఆదిమ క్రైస్తవులను విశ్వాస ములో బలపరచుటకును, వాక్యమును స్థిరపరచుటకును విదేశీ భాషలు మాటలాడే అద్భుత వరము వారికను గ్రహించబడెను (మార్కు 16:17 – 20; హెబ్రీ 2:3,4; ఎఫెసీ 4:11, 16). అపొస్తలులు వలన ఆదిమ శిష్యుల వలన ప్రకటింపబడిన వాక్యము పరిశుద్ధాత్మ శక్తి వలన స్థిరపరచబడెను (అపో.కా. 20:30; 1 కొరింథీ 4:19,20, 1 థెస్స 1:5). పౌలు ప్రటించినది, సువార్తికులు, ప్రవక్తలు ప్రవచించినది కూడ అద్భుతముల వలన దృఢపరచబడెను (రోమా 15:18 – 19). అయితే క్రొత్త నిబంధన గ్రంధము లిఖిత పూర్వకముగా ముగించబడి నప్పుడు అద్భుత వరములన్ని నిలిచి పోయాయి.

అద్భుతముల ద్వారా విశ్వాసాన్ని స్థిరపరచ వలసిన అవుసరం ఈ నాడు యేమీ లేదు. మొదటి శతాబ్దపు అనేక అద్భుతములు అందుకొరకు క్రొత్త నిబంధనలో రికార్డు చేయబడి వున్నాయి (యోహాను 20:30, 31). అద్భుతముల ద్వారా స్థిపరచబడిన వాక్యము యొక్క రికార్డు (కొత్త నిబంధ నేడు మనకున్నది. యేసు యొక్క అనేక అద్భుతములను యోహాను రికార్డు చేసాడు. అన్ని యుగాలలో యున్న జనులందరికి విశ్వాసము కలుగజేయుటకు ఆ రికార్డు చాలని అతడు వక్కాణించాడు (యోహాను 20:30, 31). అందు వలన అన్యభాషల వరము లేకుండా నేడు యేసు నందు జనులు విశ్వాస ముంచ గలరు. తన గ్రంధములో ఏమైతే రికార్డు చేయబడిందో అది మనలను ప్రతి సత్కార్యము చేయుటకు పరిపూర్ణమై యున్నదని దేవుడు చెబుతున్నారు.

(2 తిమోతి 3:17)

అద్భుత రీతిగా కలుగు వాక్య బయల్పాటు ఆపుచేయబడునని దేవుడు జెకర్యా ప్రవక్త ద్వారా తెలియ జేసారు (జెకర్యా 13:2-5). అదెప్పుడు జరుగునో జెకర్యా చెప్పలేదుగాని ఆగిపోవునని మాత్రం తెలియ జేసాడు. 1 కొరింధీ 13:8-10లో ఈ అద్భుత వరములు నిలిచిపోవును, నిరర్ధకము లగును, ఆగిపోవునని పౌలు తెలియజేసాడు, ఎఫెసీ 4లో కూడ అతడట్లు బోధించాడు.

విశ్వాసము సంపూర్తిగా బయలు పరచబడు వరకు అద్భుత వరములుం టాయని పౌలు ఎఫెసీ 4లో చెప్పాడు. "అందు చేత ఆయన ఆరోహణమైన ప్పుడు చెరను చెరగా పట్టుకొనిపోయి మనుష్యులకు ఈవులననుగ్రహించెను" అని వ్రాయబడి యున్నది (ఎఫెసీ 4:9). యేసు పరలో కమునకారోహణమై నప్పుడు ఆయన మనుష్యులకు అద్భుత వరములనిచ్చెను. "ఈ వరము పరిశు ద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి జెందుటకు ఇయ్యబడెను (ఎఫెసీ 4:12). "మనమందరము విశ్వాస విషయము లోను, జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషుల మగు వరకు ఆయన ఈ లాగునియమించెను' (11వ). ఇంకొక మాటలో సంఘముకు విశ్వాసము వాక్యము సంపూర్ణముగా బయల్పడు వరకు ఈ అద్భుత వరములు నియమించబడెను. ఈ విశ్వాసము పరిశుద్దులకు ఒక్కమారే (Once for all) అప్పగింపబడినదని యూదా వ్రాసాడు (యూదా :3, రోమా 10:8, కొల 3:7). అందు వలన అన్యభాషలతో మాటలాడు టతో సహా, అద్భుత వరములన్నీ ఆగిపోయాయి. దేవుని బయల్పాటు అంతా మొదటి శతాబ్దములోనే సంపూర్తి ఆయెను. సత్యవాక్యము సంపూర్తిగా క్రొత్త నిబంధనలో రికార్డుచేయబడెను. గనుక అద్భుతములు ఆగిపోయాయి. భాషలు కూడనిలిచిపోయాయి.

**-రోజర్ డిక్సన్**



# స్తెఫను

## (Stephen)

*- Jack Harriman*



యెరూషలేములో ఆదిమ సంఘములో విధవరాండ్రు పరిచర్య నిమిత్తము ఏర్పరచబడిన ఏడుగురిలో స్తెఫను ఒకడు. అతడు శక్తివంతమైన బోధకుడు. విశ్వాసధీరుడు. అద్భుత శక్తివంతమైన వాడయ్యాడు. అపొస్తు

లుల కార్యములు 6,7 అధ్యా యాల్లో అతని గూర్చి మనం చదువగలవు.

అపో.కా. 6వ అధ్యాయములో లూకా అతనిని గూర్చి చాలా క్లుప్తంగా గొప్పగా వర్ణించాడు. అతడు విశ్వాసముతోను పరిశుద్ధాత్మతోను నిండుకొనినవాడని చెప్పబడినది. (5వ). మరియు అతడు జ్ఞానముతో నిండుకొనినవాడు (3వ, 10వ), అతడు కృపతోను, బలముతోను నిండుకొనిన వాడు (8వ) మరియు వెలుగుతో నింపబడినవాడు (15వ). 7వ అధ్యాయ మును బట్టి అతడు వాక్యముతోను, ధైర్యముతోను నిండుకొనిన వాడని కూడా మనం చెప్పగలము.

అలెగ్జాండర్ వైట్ అనునతడు స్తెఫను గూర్చి ఇట్లు చెప్పాడు. రాళ్ళు రువ్వి స్తెఫనును చంపుట వలన ఆదిమ సంఘము ఇంకొక పౌలును కోల్పోయింది. స్తెఫను ఎంత కృప, దైవజ్ఞానమును గల వాడంటే బ్రతుక నిచ్చిన యెడల అతడు సాధించలేనిది యేదీ వుండకపోయేది. అతని మనో వికాసము, తన కాలపు నాటి ఆచారములనుండి80 వేరు చేయబడి అతడె ప్రదర్శించిన స్వేచ్ఛ, అతని ధైర్యము, వాక్కు చాతుర్యము, నిష్కళంక ప్రవర్తన ఇవన్నీ అతనిలో మిళితమై యుండుట వలన స్తెఫను యొుక్క ఔన్నత్యము, పరిచర్యలోను ప్రమాదము లోను అతని ముందుగా యుంచినది. వీటన్నిటి విషయాల్లోను స్తెఫను గనుక బ్రతికి యుంటే, పౌలు, పేతురు, యాకోబు యెహానులకంటే అతని ఘనత హెచ్చు పెరిగి యుండును. ఇవన్నీ స్తెఫనును తన కాలమునాటి ప్రముఖునిగాను నిలబెట్టినను అందు వలన స్తెఫను పడగొట్టబడిన, హతసాక్షి గావించబడిన ప్రథముడయ్యాడు.


"వారు అతనిని రాళ్లతో కొట్టిరి. అతడు మోకాళ్లుని ప్రభువా వారి మీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్ధముతో పలికి నిద్రించెను. పౌలు అతని చావునకు సమ్మతించెను'' (అపో.కా. 7-59,60)

**- జాక్ హేరీమాన్**



# సుంకరియైన మత్తయి
## (Matthew the Tax Collector)

*- Neal Pollard*



అపొస్తులులలో 8వ వానిగ తన పేరును ఆ లిస్టులో యుంచుకొనిన మత్తయి మిగతా వారిని గూర్చిగాక తన్ను గూర్చి మాత్రము 'సుంకరియైన మత్తయి' అని అతడు లిఖించుట ఆసక్తిదాయకము (మత్తయి 10:1-4). అతడు ఒకనిని ద్రోహియని, మరొకని వంశమును గూర్చిన వివరణను మనకు అందిస్తాడు. మరియు ప్రభువు రెండు జతల అన్నదమ్ములను కూడ పిలిచినట్లు చెబుతాడు. కొందరి యింటిపేర్లు, కొందరి పెంపుడు పేర్లు (నిక్‌నేమ్) తెలియజేస్తాడు. యాకోబు అల్ఫయి కుమారుడని చెబుతాడు. గాని తన పేరు తరువాత మాత్రమే తన వృత్తిని కూడ మత్తయి చెబుతాడు. ఆ అపొస్తలుల గుంపులో జాలరులున్నారని మనం ఎరుగుదుము. వారిలోకనీసం ఒకడు జాతీయ వాదిగా గుర్తింపబడ్డాడు. బహుశా ఒకడు ఆర్థిక వ్యాపారంలో ఉండి యుంటాడు. గాని విచిత్రం యేమిటంటే తన వృత్తిని గూర్చి మాత్రమే మత్తయి చెబుతాడు.

మత్తయి ఇచ్చిన వివరణను బట్టి చూస్తే పన్ను వసూలు చేసే సుంకరులు పాపులతో స్నేహం చేయుటలో యేమి

ఇబ్బంది పడేవారు కారు (మత్తయి 9:10-1). లూకా ఆ వృత్తిలో యున్న అవినీతిని అక్రమమును కొంత తెలియజేస్తాడు. (లూకా 19:1, 3:13). నిజానికి మత్తయి సుంకరులను, పాపులను, వేశ్యలను కలిపి ఒకే గుంపుగా చూపుతాడు (మత్తయి 11:19, 18:17). బహుశ పరిసయ్యులు, సద్దూకయ్యులు వీరందరినీ పాపుల గుంపులో చేర్చి మాటలాడుకొనే వారేమో. అయినను యేసు అతని పిలువకముందు తన వృత్తిని గూర్చిన వాస్తవములను మత్తయి మరుగు పరచడానికి యేమీ ప్రయత్నించలేదు. నిజానికి తన వృత్తిని బట్టియే అతడు ప్రత్యేకింపబడ్డట్లు మనకు కనబరుస్తాడు.

తమ పాప అపరాధముల వలన కొట్టుమిట్లాడుచున్నవారికి నిరీక్షణ ఇచ్చుటకు అతడట్లు చేసాడా! యేసును వెంబడించడానికి అతడు దేనిని అధిగమించాడో దానిని గూర్చియు యేసు యొక్క శక్తిని గూర్చియు వారికతడు ఇట్లు తెలియజేసాడా? అపొస్తలుడుగా యుండుటకు పిలువబడి, యేసు గూర్చిన సువార్త గ్రంథము వ్రాయడానికి ఎంచుకొనబడిన తాను ఒకప్పుడు పాపినని తెలియ జేయడానికి మత్తయి అతడు అట్లు చేసాడా? (రోమా 3:23). క్రీస్తులో సాధ్యమయ్యే ఏకత్వమును తెలియ జేయడానికి అతడట్లు చేసాడా? అతనికి జెలోతే అనబడిన సీమోనుకును మధ్య సంభాషణ ఏమైనా జరిగినదా? జెలోతే అనగా జాతీయ వాదియైన సీమోనును, సుంకరియైన మత్తయిని కలిసి ఇంటింటా సువార్త చేయగలిగారా? జాతీయ వాదియైన వాడు, రోమా ప్రభుత్వానికి పన్ను వసూలు చేసేవానిని సాధారణంగ సహించుట కష్టము.

అందరికీ విశదమయ్యేది ఒక్కటే, మత్తయి తానెవరో, ఎట్టి పని చేసేవాడో తెలియజేసాడు. అయినను అతడు క్రీస్తులో ఏమయ్యాడో అది అందరికీ ప్రాముఖ్యము. క్రీస్తు పునరుత్థానుడై ఆరోహణుడైన తరువాత కూడ అతడు నమ్మకముగా సేవ చేయు చుండెను (అపో. కా. 1:13). క్రీస్తు సువార్తను మొదట్లో ప్రకటించుటలో అతనికి ఒక గొప్ప పాత్రయుండెను (అపో.కా. 2:14)


త్రాగుబోతులు, తిరగుబోతులు, లంచగొండులు ఎవరైనా మారు మనస్సు పొంది క్రీస్తుకు లోబడితే, క్రీస్తు రాజ్యములో ప్రయోజనకరమైనపాత్రను వారు వహించగలరు. దాని జవాబు మనము ఎరిగియే యున్నాము. దానిని మనము నమ్మవలెనని ప్రభువు కోరుచున్నారు!

**– నీల్ పొలార్డ్**

# దేవుడు జతపరచినవి

## (Things God Has joined together)

*- Sunny David*



బైబిలు గ్రంథములోని పాత నిబంధన హెబ్రీ భాషలోను, క్రొత్త నిబంధన గ్రీకు భాషలోను వ్రాయబడెను. పాత నిబంధనలో హెబ్రీ భాషలో దేవుడు అనే పదము (God) ఏక వచనములోను, బహు వచనము లోను వాడబడినది.

ఏకవచన రూపమైన ఏలీ (El) అనే పదము 500 సార్లు బహువచన రూపమైన ఎలోహిమ్ (Elohim) అనే పదము 3 వేలసార్లు కనబడుచున్నది. బహువచనరూపమైన ఎలామ్ (God) అనే పదము దైవత్వము (God head) అనే అర్థమును ఇచ్చుచున్నది. అనగా దైవత్వములో ఒకటి కంటే ఎక్కువ మంది వ్యక్తులు ఉన్నారని తెలియు చున్నది. బైబిలులోని క్రొత్త నిబంధన చదువుచున్నపుడు ఒకడు దేవుని గూర్చి ఈలాగు తెలిసికొనగలడు. ఆయన తండ్రి, ఆయన కుమారుడు, ఆయన పరిశుద్ధాత్ముడు. కనుక దేవుడు ముగ్గురు వ్యక్తులుగా ఉన్నారు. (యోహాను 1:1, 14 యోహాను 10:30. మత్తయి 28:19 అపో 5:3, 4) తండ్రి, కుమారుడు

మరియు పరిశుద్ధాత్ముడు దేవుడై యున్నాడు. బైబిలు ఈలాగు బోధించుచున్నది "దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరు పరచకూడదని చెప్పెను. (మత్తయి 19:6)

దేవుడు ఏఏ విషయములను జతపరచి యుంచెనో నాతో కలసి ఆలోచన చేయవలెనని కోరుచున్నాను.

**1. క్రీస్తు – ఆయన రక్తము – రక్షణ – ఆయన సంఘము** అనునవి జత చేయబడిన అంశములు:-

క్రీస్తు రక్తము ద్వారా రక్షణ పొంది క్రీస్తులోనికి ఆయన సంఘములోనికి చేర్చ బడుటు అనునది బైబిలు తెలియ జేయుచున్నది. అలాగున అవి జత జేయబడి యున్నవి.

గమనించండి: మత్తయి 16:18 లో "నేను నా సంఘమును కట్టుదును" అని క్రీస్తు చెప్పెను.

(ఎఫెసీ 1:22,23) సంఘము క్రీస్తు శరీరమని మనము చదువు చున్నాము.

(కొలస్సీ 1:18) (క్రీస్తు సంఘమునకు శిరస్సు అని బోధించు చున్నది.

అపో 20:28 . ఆయన తన స్వరక్తమిచ్చి సంఘమునుకొనెను మత్తయి 26:28; పేతురు 1: 18-20లో పాపవిమోచన కొరకై క్రీస్తు రక్తము చిందించెనని మనము నేర్చుకొను చున్నాము. సంఘము అనగా (ఇటుకలు, సిమ్మెంటుతో కట్టబడినది కాదు) క్రీస్తు రక్తము వలన రక్షింప బడిన వారు . సంఘమనగా ఆత్మసంబంధమైన దేవుని గృహము (1 తిమోతి 3:15) క్రీస్తు – క్రీస్తు రక్తము – రక్షణ – ఆయన సంఘము అనునవి జత చేయబడిన అంశములు. ఆయన పుత్రులు అనగా మనము క్రీస్తుకు చెందిన వారమైతే ఆయన రక్తము ద్వారా రక్షణ పొందాలి., ఆయన రక్తము ద్వారా రక్షణ పొందితే ఆయన సంఘములో ఉంటాము. ఎవరైతే క్రీస్తు రక్తమువలన పాప క్షమాపణ పొందుతారో వారు రక్షణ పొందుతారు. రక్షణ పొందిన వారిని క్రీస్తు తానే సంఘము లోనికి చేర్చునని బైబిలు బోధించు చున్నది (అపో. 2: 38,47)

దీనిని బట్టి మనము ఏమి నేర్చు కొనుచున్నాము? క్రీస్తు సంఘమునకు వెలుపల రక్షణ పొందిన వారు లేక క్రైస్తవులు ఉందరని తెలియుచున్నది. రక్షణ క్రీస్తులో క్రీస్తు రక్తము ద్వారా మాత్రమే మరియు రక్షణ పొందినవారు క్రీస్తు సంఘములోనే ఉందురు.

2. అదే విధముగా బైబిలులో

దేవుడు జతపరచిన మరో విషయము ఏమనగా – క్రీస్తు నందు విశ్వాసము పాపముల విషయమైన మారుమనస్సు – క్రీస్తును ఒప్పుకొనుట.

## బాప్తీస్మము మరియు రక్షణ

క్రీస్తు లోనికి రక్షణ పొందాలని అంటే ఒకడు క్రీస్తు నందు విశ్వాసముంచి పాపముల నిమిత్తమై మారుమనస్సు పొంది క్రీస్తు దేవుని కుమారుడని నోటితో ఒప్పుకొని పాప విమోచన కొరకై బాప్తీస్మము పొంద వలెనని బైబిలు బోధించుచున్నది. కావున దేవుడు జతపరచిన విషయ ములను ఎవరూ కూడా ఒకదాని నుండి మరొకటి విడదీయజాలరు. మార్కు 16:16 నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును.

అపో.కా 2:38 పాపక్షమాపణ పొందుటకు గాను మారు మనస్సు పొంది బాప్తీస్మము పొందాలి. అపో.కా 8:35–39 నపుంసకుడు క్రీస్తునందు విశ్వసించి బాప్తీస్మము పొందుతాని చెప్పినప్పుడు పిలిప్పు . నపుంసకుడు దేవుని కుమారుడని ఒప్పు కొనిన దానిని బట్టి అతనికి బాప్తిస్మ మిచ్చెను. కనుక పాపములనుండి రక్షణ పొందాలంటే ఒకడు (క్రీస్తు యొక్క సువార్త విని, క్రీస్తునందు విశ్వాస ముంచి పాపముల నిమిత్తమైన మారు మనస్సుపొంది క్రీస్తు నామమును ఒప్పుకొని బాప్తీస్మము పొందాలి. అనగా పాప క్షమాపణ నిమితమై క్రీస్తు యొక్క అధికారము క్రింద నీటిలో ముంచబడాలి.

## దేవుడు జతపరచిన మరియొక విషయము

మరణము, పునరుద్ధానము, తీర్పు, నిత్యత్వము మింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును". 9:27 "మనుష్యు లొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును. తీర్పు తీర్చబోయెడి ఒక దినమును దేవుడు నిర్ణయించియున్నాడు (అపో 17:30, 31) అంత్యదినముందు నన్ను నిరాకరించి నా మాటలను అంగీక రింపని వానికి తీర్పు తీర్చు వాడొకడు కలడు. నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును (యోహాను 12:48).

ఆఖరి దినము అనగా తీర్పు దినమున మరియు పునరుద్దాన దినమున దేవుని శక్తి వలన మృతులైన వారందరు సజీవులై లేపబడుదురు. క్రీస్తు ప్రభువు చెప్పిన ప్రకారము "దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చు చున్నది ఆ కాలమున సమాధులలో ఉన్నవారందరు ఆయన శబ్దము విని

మేలు చేసిన వారు జీవపునరుద్ధానము నకు కీడు చేసినవారు తీర్పు పునరుద్ధా నమునకును బయటికి వచ్చెదరు. (యోహాను 5:28,29)

చెడ్డవారిని లేక దుష్టులను గూర్చి ఈలాగు చెప్పుచున్నాడు. నిత్యశిక్షకు పోవుడి. కాని రక్షింపబడినవారిని లేక నీతిమంతులను గూర్చి క్రీస్తు చెప్పునదే మనగా నిత్యజీవములోనికి ప్రవేశించుడి (మత్తయి 25:46)

గమనించండి పాపులకు నరకములో నిత్య శిక్ష. మరియు రక్షింప బడినవారికి పరలోకములో నిత్య జీవము.

అందరికి మరణము అనేది తప్పని సరి ఆలాగుననే మరణము నుండి పునరుద్ధానము. రక్షింపబడినవారికి, రక్షింపబడనివారికి పునరుద్ధానము తరువాత దేవుని యెదుట తీర్పునకు ప్రత్యక్షము కావలెను. ఆ తరువాత పరలోకములో గాని నరకములోగాని నిత్యము జీవించి యుండవలెను.

ఈ జీవితములో మాత్రవే నిత్యత్వములో) ఎక్కడ ఉండాలి అనేది నిశ్చయించు కొనవలెను. దేవుడు ఏవ్యక్తిని నరకములోనికి పంపడు, పంపబోడు. ఎందుకనగా ఆయన ప్రేమయైయున్నాడు. (యోహాను 3:16 పాపముల విషయమై పశ్చత్తాపము పొంది క్రీస్తు ద్వారా రక్షణపొంది (యెహాను 3:16) అందరును పరలోకములో ఆయనతో కూడా నివసించాలని ఆయన కోరిక. చీకటిలో నుండి తన్నుతాను రక్షించు కొనునట్లు ఆయన మానవుని విడిచిపెట్టే దేవుడు కాదు. మానవులందరూ ఆయనతో కూడా ఉండాలి అని ఆయన చిత్తము అని బైబిలు చెప్పుచున్నది. మానవుడు తనకేది కావాలో) ఎంపిక చేసుకొనే స్వేచ్ఛను దేవుడు మానవునికి ఇచ్చాడు.. కాని ప్రజలందరూ క్రీస్తును కోరుకొని ఆయన ద్వారా పరలోకములో నిత్యము జీవించి యుండాలి అనునది దేవుని యొక్క కోరిక.

**–సన్నీ దేవిడ్**



# కీర్తన 19:1-3


## (Psalm 19:1-3)




భూమి తన యిరుసుపై వెయ్యి మైళ్ల వేగముతో తిరిగుచున్నది. అది గనుక 100 మైళ్ళ వేగమే అయితే, మన రాత్రిళ్లు, పగళ్లు పదిరెట్లు దీర్ఘకాలమై యుండును. మరియు ఈ భూగోళము చివరకు ఘనీభవించును లేదా కాలి పోవును. అట్టి పరిస్థితులలో వృక్ష సంపద యావత్తు నశించును.

భూమ చంద్రునివలె చిన్నదై యుంటే మానవ నివాసమునకు అవసరమైన భూమ్యాకర్షణశక్తి బహు స్వల్పమై యుండును. లేదా భూమి వరుణుడు, శని గ్రహములవలె విస్తీర్ణములో పెద్దదై యుంటే భూమ్యాకర్షణ శక్తి విపరీతమై మానవ నివాసయోగ్యము కానిదై యుండును.

శుక్ర (వినస్) గ్రహమువలెభూమి సూర్యునికి దగ్గరగా యుంటే సహింపజాలనంత ఉష్ణోగ్రతకు పాలగుదుము. లేదా అంగారక



గ్రహమంత దూరముగా యుంటే భూమి అంతయు శీతలమయమై నివాస యోగ్యము కానిదగును.

ఇప్పుడున్న మహా సముద్రములు వాటి విస్తీర్ణములో నాలుగువంతు మాత్రమే యుంటే ఇప్పుడున్న వర్షపాతములో నాలుగవ వంతు మాత్రమే భూమిపై సంభవించును. లేదా సముద్రములు ఇంకొంచెము పెద్దదై యుంటే భూమి అంతయు నీట మునిగిన గొయ్యి వలె నగును. నివాస యోగము కానిదగును.

నీరు 32 డిగ్రీలు ఫారన్‌హీట్ (0 డిగ్రీల వద్ద ఘనీభవించును. అయితే ఈ చట్టము మహా సముద్రములకు వర్తిస్తే గొప్ప ప్రమాదము సంభవించును. అయినా ధృవ ప్రాంతములన్నీ ఘనీభవించిన నీరుతోనే యున్నవి. మహా సముద్రములన్నీ ఐస్ వలె గడ్డకట్టకుండా దేవుడు వాటిలో ఉప్పు ఉంచి యున్నారు.

"మీరు సత్యమును గ్రహించెదరు, సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని" యేసు చెప్పారు (యోహాను 8:32).

✤

# అజాజేలు

## (Azazel)

*- Jack W. Carter*



అజాజేలును గూర్చి బైబిలులో ఒకే ఒక్క అధ్యాయములో చెప్పబడినది. అయినను బైబిలులో అది అత్యంత ప్రాధాన్యనమైనది. యిది వింతగా కనబడును గాని, అజాజేలు ఒక మేకయై యున్నది. ఈ మేకకు అజాజేలు అని పేరు పెట్టబడి అయినా యుండాలి, లేదా అది దాని గమ్యాన్ని సూచించు మాటయై యుండాలి (లేవీ.కా 16 అధ్యా)

విడిచిపెట్టబడే మేకయని దాని గూర్చి మనం ఎరుగుదుము. ప్రాయశ్చిత్త దినమున దాని ప్రాముఖ్యత మనకు కనబడును. ఆ దినమున ఇశ్రాయేలీయులు పాప పరిహారార్ధ బలిగా రెండు మేకలను తీసుకొని వచ్చి ప్రత్యక్ష గుడారపు ద్వారము వద్ద యెహోవా సన్నిధిని వాటిని ఉంచ వలెను. అప్పుడు అహరోను యెహోవా పేరట ఒక చీటిని, విడిపెట్టి మేక (అజాజేలు) పేరట ఒక చీటిని ఆ రెండు మేకల మీద రెండు చీట్లు వేయవలెను. ఏ మేక మీద యెహోవా పేరట చీటి పడునో, ఆ మేకను అహరోను తీసుకొనివచ్చి పాపపరిహారార్ధము బలిగా అర్పించ వలెను. ఏ మేకమీద అజాజేలు అను చీటిపడునో దానివలన ప్రాయశ్చితము కలుగునట్లు దానిని అరణ్యములో విడిచిపెట్టుటకై యెహోవా సన్నిధిని దానిని ప్రాణముతోనే ఉంచవలెను (లేవీ.కా 16:7-11). విడిచిపెట్టే



మేకను వదలిన వాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్ళతో దేహము కడుగుకొని తరువాత పాళెములోనికి రావలెను (లేవీ 16:26).

ఈ ఆజాజేలు మేక యొుక్క ప్రాముఖ్యతను వెంటనే మనము గుర్తించగలము. దేవుడు మన పాపములను క్షమించినప్పుడు వాటిని పూర్తిగా ఎట్లు నిర్మూలించునో దేవుడు దీని ద్వారా మనకు తెలియజేయుచున్నారు. ఈ సందర్భములో కీర్త 103: 11,12ను మనం జ్ఞాపకముంచుకోవాలి. “భూమి కంటె ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో ఆయన యందు భయభక్తులు గలవారి యెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది. పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూరపరచియున్నాడు.

దేవుడు పగబట్టువాడని తలంచకూడదు. మనం పగబడతాడు గనుక బహుశ అట్లు తలస్తాము. దేవుడు మన పాపములు క్షమించునప్పుడు అది అంతటితో సమాప్తము. “తన స్వాస్థ్యముతో శేషించిన వారి దోషమును పరిహరించి వారు చేసిన అతిక్రమ విషయములో వారిని క్షమించు దేవుడవైన నీతో సముడైన దేవుడున్నాడా? ఆయన కనికరము చూపుటయందు సంతోషించువాడు గనుక నిరంతరము కోపముంచడు. ఆయన మరల మనయందు జాలిపడును, మన దోషములను అణచివేయును. వారి పాపములన్నిటిని సముద్రపు అగాధములో పడవేతువు” (మికా. 7:18-19)


నా జీవితంలో పోగుబడిపోయిన పాపములను గూర్చి నేను చింతించునప్పుడు ఈ లేఖన భాగములను తలంచుకొనుచు, నా జీవితంలో ముందుకు కొనసాగుదును.

**-జేక్ కార్టర్**

# మరణ పర్యంతము నమ్మకముగా యుండుము

## (Be Thou Faithful unto Death)

***- Allen Webster***



రక్షణకు మూడు దశలున్నవి : గతము, ప్రస్తుతము, భవిష్యతు. గతంలో క్రైస్తవులు సువార్తకు లోబడుట ద్వారా పాపము నుండి రక్షింపబడిరి (తీతు 3:5, అపొ.కా. 2:38)

ప్రస్తుతంలో క్రైస్తవులు నమ్మకముగా యుండి రక్షింపబడిన వారై యున్నారు "మీ సొంత రక్షణను

భయంముతోను వణుకుతోను కొనసాగించు కొనుడి" (ఫిలిప్పీ 2:12) భవిష్యత్తులో నిత్య నాశనకరమైన నరకము నుండి తప్పించబడి నిత్య రక్షణను ఉండే నిరీక్షణ కలిగి యున్నారు (రోమా 13:11; 1 పేతురు 1:5,9)

## క్రైస్తవుడగుటకు 5 మెట్లున్నాయి:

- ★ సువార్తను వినవలెను (రోమా 10:17)
- ★ సువార్తను విశ్వసించాలి (యోహాను 3:16)
- ★ పాపముల విషయమై మారు మనస్సు పొందాలి (అపో.కా. 2:38)
- ★ విశ్వాసమును ఒప్పుకోవాలి (రోమా 10:9-10) మరియు
- ★ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి (మార్కు 16:16; 1 పేతురు 3:21)

నీటిలో మునిగితేనే చాలదు. క్రీస్తుకు చూపే విధేయత బాప్తిస్మముతో ఆగిపోదు, గాని అక్కడే ఆరంభమవుతాది "మరణమువరకు నమ్మకముగా ఉండుము, నేను నీకు జీవ కిరీటమిచ్చెదనని" యేసు ప్రభువు చెప్పారు (ప్రకటన 2:10). క్రైస్తవుడుగా యుండాలంటే ఒకడు తన జీవితాంతము వరకు నమ్మకముగా ఉండాలి. ఆదిమ క్రైస్తవులు బాప్తిస్మము పొందిన తరువాత ఎడతెగక నమ్మకముగా యుండిరి (అపో.కా. 2:38-42), నిత్య రక్షణ పొందుటకు నమ్మకముగా యుండుము అనునది ఆరవ మెట్టు అగును.

## దేవుని ఆరాధించుటలోను సంఘ సహవాసములోను మనము ఎడతెగక యుండాలి!

ఆదిమ సంఘము "అపొస్తులుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచట యందును. ప్రార్థన చేయుట యందును ఎడగతెగక యుండిరి" (అపో.కా. 2:42). రొట్టె విరుచుటయనగా ప్రభు రాత్రి భోజనములో పాలు పొందుట. క్రైస్తవుడైన ప్రతివాడు అందులో పాలు పుచ్చుకొనుటకు నిర్లక్ష్యము చేయరు. ప్రతి ఆదివారమున సంఘముతో కలిసి రొట్టె, ద్రాక్ష రసములో పాలు పుచ్చుకొనవలెను. (1కొరింథీ 11:23-28) "కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుట మానక ఒకనొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరియెక్కువగా ఆలాగున చేయుచు ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకని నొకడు పరికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ

10:25)

సంఘంములో సహవాసము, స్నేహము నమ్మకముగా జీవించుటకు చాలా ప్రాముఖ్యము (అపొ.కా. 12:12; 14:27). సహవాసములో నమ్మకముగా యున్నవారు క్రొత్తవారిని క్రీస్తులోనికి ఆకర్షించెదరు.

**మనము వాక్యమును చదువుట లోను, బోధించుటలోను, ప్రార్థించుట లోను, పనిచేయుటలోను నమ్మకముగా యుండాలి.** దేవుని కృపయందును జ్ఞానమునమందును పెరుగుచు యుండాలి (2 పేతురు 3:18). ప్రతినదినము భక్తి విశ్వాసములతో యుండుట ముఖ్యము. దిగువ చెప్ప బడిన ఆత్మీయారోగ్య సూత్రములను పాటించుము.

**ప్రతిదినము దేవుడు మనతో మాటాలాడునట్లు చేయవలెను.** అంటే ఆయన గ్రంథమును చదువవలెను. (అపొ.కా. 17:11, ప్రకటన 1:3). నమ్మకముగా యుండుట అనగా ఏదైనా వ్యక్తిలో సంపూర్ణ విశ్వాసము కలిగి యుండుట. దేవుని వాక్యమును చదువుట ద్వారా విశ్వాసము కలుగును. గనుక, మనము బైబిలును చదువుచూ యుండాలి, గ్రహించుకోవాలి. దానిని ధ్యానించాలి, దాని బోధలను మన జీవితంలో అలవరచుకోవాలి, ఇతరు లకు బోధించాలి, రోజుకు నాలుగు అధ్యాయముల చొప్పున చదివితే ఒక సంవత్సరములో బైబిలు నంతటినీ చదివేయగలము. రోజుకు ఒక అధ్యాయము చొప్పున చదివితే క్రొత్త నిబంధనను ఎనిమిది మాసములలో చదువగలము.

**ప్రార్థన ద్వారా మనము అను దినము దేవునితో మాటలాడుచు యుండాలి.** "యెడతెగక ప్రార్థన చేయుడి" యని పౌలు హెచ్చరించాడు (1 థెస్స 5:17).

**దేవుని గూర్చి ప్రతిదినము ఎవరికో ఒకరికి చెప్పుచు యుండాలి** "వాక్యమును ప్రకటింపుము, సమయ మందును అసమయమందును ప్రయాస పడుము. సంపూర్ణ దీర్ఘ శాంత ముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దిం చుము, బుద్ధి చెప్పుము." అని పౌలు తిమోతిని హెచ్చరించాడు (2 తిమో 4:2). "జ్ఞానము గలవారు ఇతరులను రక్షించుదురు" (సామెతలు 11:30). దయగల మాటలు చెప్పుము (ఎఫెసీ 4:32).

**దేవుని కొరకు రోజూ ఏదో ఒకటి చేయుము.** ఇతరులకు పరిచర్య చేయుటకును, వారిని ప్రోత్సాహించు

టకును తరుణములను వెదకుము (హెబ్రీ12:12), ఫలములు ఫలించుట అత్యవుసరము. దేవుడు అను దినము వాటి కొరకు వీక్షించుచున్నారు (యోహాను 15:1-7, గలతీ 3: 22-23). క్రియలు లేని విశ్వాసము మృతమైనది యాకోబు చెప్పాడు. (యాకోబు 2:17). గనుక మన విశ్వాసాన్ని ఎట్లు చూపుదుము ?

★ అనుదినము నీ ప్రేమను వెల్లడి పరచుము.

★ ఎవరికో ఒకరికి పరిచర్య చేయు తరుణమును వెదకుము.

★ అవుసరములలో యున్నవారికి సహాయము చేయుము.

★ సంఘం పెద్దలకు నీ సంఘీ భావమును తెలియజేయుము.

★ ప్రతివారము అందరు హాజరయ్యే లాగున చూడము.

★ ప్రభువు కొరకు ఇతరులను అనుదినము ప్రభావితము చేయుము.

**పాపములోపడిపోకుండా మనము జాగ్రత్త కలిగి యుండవలెను.**

"మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు. అంతము వరకు సహించినవాడు రక్షింపబడును. అని యేసు చెప్పారు (మత్తయి 10:22), క్రీస్తును వెంబడించుటకు కొందరు నిరాకరిస్తారు. అయితే మనం నిరుత్సాహబడరాదు. మన బంధువులు మిత్రులు మనలను వ్యతిరేకించినను ఆయన కోరునది మనం తప్పక చేయాలి (మత్తయి 10:37). మన గత పాప జీవితము నకు మరలి పోకుండా జాగ్రత్త పడాలి. (1పేతురు 2:11, కొలస్స 3:5-9, 2 పేతురు 2:20-22). "ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనవలెనని" బర్నబా క్రైస్తవులను హెచ్చరించాడు. మనము సహింప గలిగిన దానికంటే ఎక్కువగా ప్రభువు మనలను శోధింప బడనీయరు (1 కొరింథీ 10:13).

దేవుని మార్గమే సరియైనదని మనము విశ్వసించుచు యుండాలి:

క్రొత్తగా మార్పు జెందిన వాని విశ్వాసము దేవునిలో యున్నది. పాపముల నుండి రక్షించుటకు ఆయనే సమర్థుడనే నమ్మకం కలిగి యుంటాడు. అంతేకాదు మన అనుదిన జీవితమును నడిపించుటకు దైవజ్ఞానముతో సంపూర్ణ విశ్వాసము కలిగి యుండాలి (సామెతలు 3:6).

సువార్త యొక్క ప్రాథమిక ఆజ్ఞలకు

ఒక్కమారే లోబడతాము. అయితే ప్రతిరోజు క్రీస్తు కొరకు జీవించాలి. మంచి చెడుల విషయంలో, పాపము విషయంలో మన ఆలోచ నలను మార్చుకోవాలి. దేవుని తలంపులే మన తలంపులు కావాలి. సంఘ సభ్యునిగా మన బాధ్యతను నిర్వర్తించు నిమిత్తము మన సమయాన్ని కేటాయించుకోవాలి.

ఆయన వాక్యమే సత్యమని, మనము విశ్వసించాలి. మనతలంపులకు, భావాలకు భిన్నముగా యున్నట్లుగుపడినను ఎల్లవేళలా ఆయన మార్గమే సత్యము (సామెతలు 3:5-7; 23:4; 28:26; యిర్మియా 10:23; రోమా 12;16, 1 కొరింథీ 3:18, 8:1-2).

అబ్రాహామువలె మన విశ్వాసము పరీక్షింపబతాది గాని ఇస్సాకును బలి అర్పించునంతవరకు అతని నిరీక్షిణ ఫలించినది (ఆది.కా.22). ఇంకను పరీక్షింపబడని విశ్వాసము భవిష్యత్తులో తప్పక పరీక్షింపబడతాది.

దేవుడు నమ్మదినగవాడా? అవును పూర్తిగా నమ్మదగినవాడు, ఆయన “నమ్మదగిన దేవుడు” (ద్వితి 7:9, 1 కొరింథీ 1:9, 10:13). యేసు క్రీస్తు నమ్మదగినవాడు (2 థెస్స 3:3, హెబ్రీ 10:23). విశ్వాస ఫలములు ఆత్మ ద్వారా మన జీవితంలో ఫలిస్తాము (గలతీ 5:22-23).

నిన్ను నీవే నమ్ముకొనిన యెడల నిరుత్సాహపడ్తావు, నశిస్తావు (యిర్మియా 10:23), నీ స్నేహితులను నమ్ము కొనినయెడల వారు నిన్ను వదలించు కొంటారు. నీ ధనాన్ని నమ్ముకొంటే అది క్షీణించిపోవును, నీపేరును నమ్ముకొంటే ఎవడో ఒకడు దాన్ని దూషిస్తాడు. దేవుని నమ్ముకొని నట్లుయితే నీవెన్నడు విడువబడవు. “నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మకముంచుము. నీ ప్రవర్తన అంతటి యందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. ఆయన నీ త్రోవలను నరాళము చేయును'' (సామెతలు 3:5-6). ఆయన వాగ్దానము చేసినది తప్పక నేరవేర్చుననే సంపూర్ణ విశ్వాసము కలిగి యుండుము. ఆయన నిన్ను రక్షించి, నీ ప్రార్ధనలకు జవాబిచ్చి, పరలోకానందమును ప్రసాదించును!

**మరణము వరకు నమ్మకముగా యుండుము.**

**-ఆలెన్ వెబ్స్టర్**

# పెంతెకొస్తుకు ముందు క్రైస్తవులుండిరా?

## (Were there Christians before Pentecost?)

***- Louis Rushmore***

అపొస్తులుల కార్యములు రెండవ అధ్యాయములో చెప్పబడిన పెంతెకొస్తుకు ముందు క్రైస్తవులుండిరా? యని ఒకాయన అడిగారు. క్రైస్తవుడు అను పదము క్రొత్త నిబంధనలో మూడు మార్లు మాత్రమే యున్నదని బైబిలు విద్యార్థు లందరు ఎరిగియున్న సంగతే. "వారు కలిసి యొక సంవత్సరమంతయు సంఘములో యుండి బహుజనులకు వాక్యము బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి" (అపొ.కా. 11:26). "అందుకు అగ్రిప్ప – ఇంత సులభముగా నన్ను క్రైస్తవుని చేయజూచు చున్నావే అని పౌలుతో చెప్పెను" (అపొ. కా.21:28). "ఎవడైనను క్రైస్తవుడైనం దుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచ వలెను" (I పేతురు 4:16).

అపొ.కా. 11:26లో శిష్యులు క్రైస్తవులు అను పదములు సరిసమాన ముగా వాడబడినవి. క్రైస్తవుడు అను పదమును వెబ్‌స్టర్ డిక్షనరీ ఈలాగు నిర్వచించుచున్నది : "యేసు క్రీస్తు బోధలలో విశ్వాసముంచువాడు, శిష్యుడు, క్రైస్తవుడు అను పదము వాడుకలోనికి రాక ముందునుండే ఆయన యందు విశ్వాసముంచువారు శిష్యులని పిలువ బడిరి (అపొ.కా. 11:29).

యేసు ప్రభువు యొక్క అనేకులైన శిష్యులు అపొ.కా. 2లో చెప్పబడిన పెంతెకొస్తుకు ముందే ఆయనను వెంబడించువారు శిష్యులుగానే యుండిరి (అపొ.కా. 1:15). క్రీస్తు సంఘము స్థాపించబడిన తరువాత కూడ శిష్యులు అను పదము వాడుకలోనే యుండెను. అపొ.కా. 11:26లో మొట్టమొదటిగా క్రైస్తవుడు అను పదము వాడబడేసరికి సంఘము స్థాపించబడి ఇంచుమించు పది సంవత్సరములాయెను. అప్పటి వరకు వారు శిష్యులని పిలువబడేవారు.

శిష్యులు, క్రైస్తవులు అను పదములు ఒకదానికొకటి అపొ.కా. 11:26 వరకు వాడబడుచునే యుండెను. యేసు యొక్క పరిచర్య కాలమంతటిలోను ఆయన శిష్యులు ఆయనతోనే యుండిరి. ఆయన కల్వరి సిలువపై మరణించిన తరువాత కూడ వారు నమ్మకముగా ఆయనను వెంబడించిరి. పెంతెకొస్తుకు ముందు వారు శిష్యులు అనబడిరి. అపొ.కా. 11:26 నుండి వారే క్రైస్తవులనబడిరి.

**– లూయిస్ రష్‌మోర్**

# The Church of Christ

*The Pillar and Ground of the Truth*

Headquarter : Heaven - Hebrew 12:23

Established in A.D. 33

***The church of Christ is also known as:***

1. *The church of God (1 Cor.* 1:2; 1 *Tim.* 3:5,15).
2. *The church of the Lord (Acts 20:28).*
3. *The church (Acts* 8:1).
4. *The church of the Firstborn (Reb. 12:23).*
5. *My church (Matt.* 16:16}.
6. *The bride of Christ* (2 *Cor.* 11:2).
7. *The household of God (Heb.* 3:6).
8. *The family of God (Eph.* 3:15).
9. *The church of the Living God (11im. 3:15).*
10. *The fold / flock of God (Acts 20:28).*

*(All the above are used to describe the Church Christ built).*

## The Church of Christ is not a denomination!

The Church of Christ is a people of Restoration spirit, wanting everyone to return to the Bible, thereby restoring the original New Testament Church in our time.

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

**Telugu :** Subhavartha Channel Sunday 6.00 p.m
NIREEKSHANA Channel every Tuesday 3:00 p.m
and every Wednesday at 7:30 a.m.
Aradhana Channel every Saturday 6:30 a.m.
Kanthi Channel : Everyday at 6:30 a.m. & 3:30 p.m.
YouTube & Facebook : 24 hrs. daily
click on: Satyavani Church of Christ
Speakers : Ricky, Ronnie & Joshua Gootam

**Hindi :** Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7.30 pm
Every Friday night 8:00 to 8:30 p.m.
Speakers : Francis, Vinay, & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

**Malayalam:** Jai Hind Channel Saturday 6.00-6.30 a.m
Speaker : P.K. Varghese

**Tamil :** Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6.45 - 7.00 p.m.
Holy Cross T.V. Sunday 6.30-6.45 a.m (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley

Nambikkal T.V. Tuesday 6:30 - 7.00 a.m
Friday 7.30 - 8 a.m.
Speaker : Rajanayagam

Nambikkal T.V. Saturday 8.00 - 8:30 p.m.
Joy TV Wednesday 6:00 - 6.30 p.m.
Heaven TV Sunday 6:30 - 7:00 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PROGRAMS FROM SRI LANKA RADIO**
Sunday to Wednesday 5.30 - 5.45 p.m.
Speakers : Douglas & P.R. Swamy
Saturday 5.30 - 5.45 p.m., speakers : Arjunan

Please write to these addresses for
Bible correspondence courses, Magzines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**